ప్రజాశక్తి

సోమవారం 31 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

మెనూ అమలు భారం

- వంట ఏజెన్సీ నిర్వాహకుల కష్టాలు
- పెరిగిన కూరగాయలు, నిత్యావసరాల ధరలు
- గౌరవ వేతనం నుంచీ కొంత ఖర్చు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న 'జగనన్న గోరుముద్ద' మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీలకు భారమవుతోంది. కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. పెరిగిన ధరలతో సామాన్యులు ఇంటి అవసరాలకు కూరగాయలు, నిత్యావసరాలు కొనాలంటేనే వెనుకముందు ఆలోచిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్ణయించిన మెనూ ప్రకారం వందలాది మంది విద్యార్థులకు వండి పెట్టడం మధ్నాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులు, హెల్పర్లకు భారంగా మారింది. ప్రభుత్వం ఇచ్చేది చాలక రెక్కల కష్టానికి వచ్చిన ఫలితంలోనూ కొంత మొత్తంలో మెనూ అమలుకు ఖర్చు చేయాల్సి వస్తోంది.

కృష్ణాజిల్లాలో ప్రాథమిక 1109, ప్రాథమికోన్నత 274, ఉన్నత పాఠశాలలు 414 మొత్తం కలిపి రూ.1,797 పాఠశాలల్లో 2.10 లక్షల మంది విద్యార్థులున్నారు. ఈ పాఠశాలల్లో చదివే ఒక్కో విద్యార్థికి కనీసం రోజువారీ 300 కేలరీల శక్తినిచ్చే ఆహారం, 8 నుంచి 12 గ్రాముల ప్రొటీన్లు అందే విధంగా జగనన్న గోరుముద్ద పథకంలో మధ్యాహ్న భోజన మెనూను నిర్ణయించారు. సోమవారం వేడి పొంగల్, ఉడికించిన గుడ్డు, లేదా కూరగాయల పలావ్, కోడిగుడ్డు కూర, చిక్కి , మంగళవారం చింతపండు పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన గుడ్డు, రాగిజావ, బుధవారం కూరగాయలు, అన్నం, బంగాళాదుంప కుర్మా, చిక్కి, (మిగతా 6లో)

ఖరీఫ్‌కు పుష్కలంగా నీరు

- 1.60 లక్షల ఎకరాల్లో వరి నాట్లు
- ఇరిగేషన్ ఎస్ఇ ప్రసాదబాబు

ప్రజాశక్తి-విజయవాడ: గత రెండు వారాల నుంచి కురిసిన భారీ వర్షాలతో జలాశయాలు కళకళలాడుతున్నాయి... చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిపోయాయి. ప్రస్తుత వర్షాలతో ఖరీఫ్‌కు పుష్కలంగా నీరు లభించింది అని విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఇ టిజెహెచ్ ప్రసాదబాబు తెలిపారు. కృష్ణాడెల్టా పరిధిలో ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉందన్నారు. ప్రకాశం బ్యారేజీకి రెండున్నర లక్షల క్యూసెక్కుల వరద నీరు రాగా, దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. పొలాలన్నీ నీటితో నిండిపోవడంతో కెనాల్స్‌కు నీటిని విడుదల చేయకుండా ఆపామన్నారు. ఈ వర్షాలతో మాగాణి, మెట్ట భూముల రైతులు వరి, వాణిజ్య పంటలతో పాటు మెట్ట పంటలను విస్తారంగా సాగు చేస్తున్నారన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రసాదబాబు 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, ఖరీఫ్ సీజన్ పరిస్థితిని వివరించండి?

జవాబు : గత రెండు వారాల నుంచి కురుస్తున్న వర్షాలకు జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి. చెరువులు, కుంటలు, వాగులు నీటితో నిండిపోయాయి. ఇప్పటి వరకు 1.60 లక్షల ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారు. వర్షాల కారణంగా కెనాల్స్‌కు నీటిని పూర్తిగా తగ్గించాం. పొలాలన్నీ పదునుతో తేమగానే ఉన్నాయి. గత రెండు మాసాల నుంచి అడపాదడపా వర్షాలు కురుస్తున్నా సాధారణ వర్షపాతంగానే నమోదైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదు. వ్యవసాయ పనులతో రైతులు బిజీగా ఉన్నారు.

ప్రశ్న: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఎన్ని ఎకరాల్లో వరి సాగు నీటి ముంపుకు గురై ఉండవచ్చు?

జవాబు : సుమారు లక్ష ఎకరాల్లో వరి పంట నీటి ముంపుకు గురై ఉండవచ్చు. విజయవాడ దిగువన కానూరు, గుడివాడ, కంకిపాడు, పామర్రు, పెడన, మచిలీపట్నం తదితర ఏరియాల్లోని వరి నీటిలో మునిగిపోయింది.

ప్రశ్న: పులిచింతల ప్రాజెక్టులో నీరెంత ఉంది.?

జవాబు: కృష్ణా ఎగువన కురుస్తున్న వర్షాలకు జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి. పులిచింతల ప్రాజెక్టులో 35 టిఎంసిల నీటి మట్టం ఉంది. 45 టిఎంసిలు దాని సామార్థ్యం. అలాగే శ్రీశైలం, నాగార్జున సాగం ప్రాజెక్టుల్లో కూడా ఆశించిన మేరకు ఉంది.

ప్రశ్న: కృష్ణాడెల్టాలో ఆయకట్టు ఎంత ?

జవాబు: డెల్టా పరిధిలో 7.29 లక్షల ఎకరాలు. వీటిల్లో చేపల చెరువులు, (మిగతా 6లో)

మణిపూర్‌లో శాంతి నెలకొల్పండి

వార్తలు లోపలి పేజీల్లో

విజయవాడ వాంబేకాలనీలో నిరసన ర్యాలీలో పాల్గొన్న పాస్టర్లు, కృష్ణాజిల్లా గుడివాడలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

అజెండాపై చర్చ జరిగేనా..?

- నేడు విఎంసి సమావేశం
- వ్యూహప్రతివ్యూహాల్లో అధికార, విపక్షాలు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన సోమవారం ఉదయం 10.30 గంటలకు జరగనుంది. 218 ప్రతిపాదనలు, మరో 11 ప్రశ్నలతో రూపుదిద్దుకున్న అజెండాపై కౌన్సిల్‌లో చర్చించడానికి అధికార వైసిపి, టిడిపి, సిపిఎం సభ్యులు వేర్వేరుగా ఇప్పటికే తీవ్ర కసరత్తు చేశారు. ప్రతి మూడు మాసాలకొక సారి జరిగే కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై మూడు పార్టీల నేతలతో కలిసి వేర్వేరుగా కార్పొరేటర్లు అజెండాపై చర్చించుకున్నారు. అధికార వైసిపి కార్పొరేటర్లు, ఆయా విభాగాల ఉన్నతాధికారులతో తన చాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించిన (మిగతా 6లో)

ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటు

బసవపున్నయ్య సంస్మరణ సభలో నరసింహారావు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: బసవపున్నయ్య మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి, మచిలీపట్నం పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు డొక్కు బసవపున్నయ్య సంస్మరణ సభ ఆదివారం చిలకలపూడిలో జరిగింది. సభకు సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ అధ్యక్షత వహించారు. తొలుత బసవపున్నయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ సమాజం గురించి బసవపున్నయ్య ఎప్పుడూ ఆలోచించేవారన్నారు. బిఎస్ఎన్ఎల్ సంఘం నాయకులుగా సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారని తెలిపారు. ప్రజలకు సేవ చేసే బిఎస్ఎన్ఎల్ లాంటి ప్రభుత్వ సంస్థలను నేటి పాలకులు ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం ఇప్పటికే ప్రైవేటుపరం అయ్యాయని, చిన్న జబ్బులకే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా బసవపున్నయ్య పోరాడారని తెలిపారు. అందరూ బాగుండాలనే లక్ష్యంతో బసవపున్నయ్య పని చేశారన్నారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ (మిగతా 6లో)



సభలో మాట్లాడుతున్న నరసింహారావు, హాజరైన ప్రజలు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ తేలు వెంకట పాండురంగారావు - ధనలక్ష్మీ గారు
Line Inspector, APCPDCL, మైలవరం

గత 29 సం॥లుగా ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, అందరి మన్ననలు, ప్రశంసలు పొంది మా కుటుంబ ఉన్నతికై నిరంతరం శ్రమించిన అందరి శ్రేయోభిలాషి శ్రీ తేలు వెంకట పాండురంగారావు గారు నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలు... వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ...

తల్లిదండ్రులు: కొండారావు అటెండర్, APSEB - నూకాలమ్మ (లేటు)

కుమారులు | కోడళ్ళు
దుర్గాప్రసాదు - దేవిశ్రీ పద్మ
Shift Operation, APCPDCL, గణపవరం
పార్థసారధి - రాజ్యలక్ష్మీ MCA
M.Tech, Software Engineer

G.B. శ్రీనివాసరావు
E.E. ఆపరేషన్స్, APCPDCL, విజయవాడ
సుధాకరరావు
Dy.E.E, APCPDCL, మైలవరం
G. రమేష్‌బాబు, A.E,
APCPDCL, మైలవరం

మరియు విద్యుత్ శాఖ సిబ్బంది, మైలవరం

నాగరత్నమ్మ సంస్మరణ సభలోమాట్లాడుతున్న ఎంఎల్ఎ జగన్మోహన్‌రావు

మాడుగుల నాగరత్నమ్మ సంస్మరణ సభ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపల్ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ నీతికి, నిజాయితీకి నిలువుటద్దం అని, ఆమె లేని లోటు పూడ్చలేనిదని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నందిగామ ఆర్ఎస్ గార్డెన్లో నందిగామ మున్సిపల్ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ సంస్కరణ సభ జరిగింది. మాడుగుల నాగరత్నమ్మ చిత్రపటానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ నాగరత్నమ్మను సొంత కుటుంబ సభ్యుల మాదిరిగానే భావించామని, నాగరత్నమ్మ ఆశయాలకు అనుగుణంగా 7 వ వార్డు అభివద్ధికి, ఆ వార్డులో ఆమె చేయాలనుకున్న అభివద్ధి పనులను.. తాము బాధ్యతగా పూర్తి చేస్తామని, ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. నాగరత్నమ్మ మృతికి సంతాప సూచికంగా, సంస్మరణ కార్యక్రమంలో 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ ఎస్.జయరామ్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, ఆప్షన్స్ సభ్యులు, వైస్ చైర్మన్, జడ్పిటిసి సభ్యులు గాదెల వెంకటేశ్వరరావు బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోతురాజు రామకృష్ణ

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఎన్టీఆర్ జిల్లా బాడీ బిల్డింగ్ అండ్ ఫిజికల్లీ చాలెంజ్డ్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. విజయవాడ చుట్టుగుంటలోని రాజేష్ న్యూ ఫిట్ ల్కెఫ్ జిమ్‌లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో సభ్యులు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా గుండపు హరీష్, ప్రెసిడెంట్‌గా ఎస్‌కే హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్‌గా టి.రాజేశ్ కుమార్, కార్యదర్శిగా పి.దుర్గారావు, సంయుక్త కార్యదర్శిగా ఎస్‌కే ఖాదర్, కోశాధికారిగా వి.వెంకట్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నాగుర్‌బాష, అఫ్సర్, వీరహనుమాన్, ఎండీ ఇబ్రహీం, రాకేశ్, కే.శ్యామ్ ప్రసాద్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఏపీ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ గుంటూరు కార్యదర్శిగా, కష్ణా జిల్లా కార్యదర్శి మారెళ్ల వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు రామకష్ణ మాట్లాడుతూ గతంలో 13 జిల్లాలను రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలుగా చేసిన నేపథ్యంలో తమ అసోసియేషన్‌ను కూడా 6 జిల్లాలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతన జిల్లా కమిటీ జిల్లాలోని క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటూ బాడీబిల్డింగ్ పోటీలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో బాడీ బిల్డింగ్ అండ్ ఫిజికల్లీ చాలెంజ్డ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర 6వార్డ్‌లో స్థానిక ప్రజలు చెప్పిన డ్రైన్, కల్వర్ట్‌లకు వెంటనే 3.50లక్షలు మంజూరు చేయించి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ నిర్మాణ పనులకు మునిసిపల్ ఇంజినీరింగ్ వారు టెండర్ పిలిచి పనులు చేపట్టగా స్థానిక వార్డ్ ప్రజలతో కలిసి ఆదివారం పనులను వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం పూర్తఅయిన వార్డుల్లో పనులు పూర్తయినట్టు తెలిపారు.

నాణ్యమైన మంచినీటిని సరఫరా చేయాలి

సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అధికారులకు విజ్ఞప్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని చాలా డివిజన్లలో మంచినీరు బురద రంగుగా, వాసనతో కూడిన మంచినీరు సరఫరా అవుతోందని, దీనివల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, నాణ్యమైన మంచినీరు సరఫరా చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు వీఎంసి అధికారులకు విజఒప్తి చేశారు. ఆదివారం డివిజన్ పర్యటనలో భాగంగా పలువురు స్థానికులు మంచినీరు మురుకులుగా, జిడ్డుగా వస్తున్నాయని బోయి సత్యబాబు దృష్టికి తీసుకువచ్చి, మురుకు నీటిని ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ నాణ్యమైన మంచినీటి సరఫరా చేయాలని, నగరంలో మంచి నీటి సరఫరాలో బురదరంగులో వస్తున్నాయని, జిడ్డుగా ఉంటున్నట్లు తెలిపారు. స్వయంగా ప్రజలు బురద నీటిని తనకు చూపించారని తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కార్పొరేషన్



పైపుల ద్వారా సరఫరా అవుతున్న మురుగు నీరు

ఇంజనీరింగ్ అధికారులకు తెలియపరచడం జరిగిందన్నారు. అసలే నగరంలో కండ్ల కలకలు, మలేరియా, డెంగ్యూ వంటి లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మంచినీరు నాణ్యమైనది సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

కాల్వలకు మరమ్మతులు : ఉదయభాను

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: రైతులకు ఇబ్బందులు కలగకుండా వెన్నుదన్నుగా నిలుస్తామని త్వరితగతిన కాలువలకు మరమ్మతులు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండల పరిధిలోని అనిగండ్లపాడు, గుమ్మడిదూరు గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు మునేరు వరద ఉధతికి తువ్వకాలువకు పడిన గండ్లు, దెబ్బతిన్న రోడ్లు, పంట పొలాలను ఆదివారం రైతులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మునేరుకు వరద ఎక్కువగా రావడంతో తువ్వకాలువకు సుమారు 36 చోట్ల చిన్న, పెద్ద గండ్లు పడ్డాయని, పంట పొలాలలో కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫుర్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయన్నారు. గుమ్మడిదూరు వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతినిందని, కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు, రహదారుల మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జ్యోతి బ్రహ్మం, నక్కా కమల, జడ్పిటిసి వూట్ల నాగమణి, కేడీసీసీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, మండవ శ్రీనివాస్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, వేముల శేషగిరిరావు, ఎంపీటీసీ సభ్యురాలు బారు సుధారాణి, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని ఆలయ ప్రాంగణంలో ఆదివారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ చక్ర మందిరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ ఎన్నిక గోపు వెంకట శ్రావణ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సభ్యుల్ని కమిటీగా నిర్ణయించారు. ఆలయ కార్యవర్గ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా వనమా నరసింహారావు, కోశాధికారి - ఊటుకూరు సత్యనారాయణ ను సభ ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంగా ఎన్నికైన వారిని ఆమోదం తెలిపినట్లు ఎన్నికల అధికారి గోపు శ్రవణ్ కుమార్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆలయ అభివద్ధికి తమ వంతు కషి చేస్తామని తెలిపారు. భక్తుల కోసం గుడిలో మరిన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో ఆలయానికి ఓ ప్రత్యేక స్థానం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణంలో ఉన్న వివిధ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - నందిగామ : ఉపాధ్యాయుల జీతాలు బకాయిలు పెండింగ్ లేకుండా తక్షణమే చెల్లించాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి నందిగామ, చందర్లపాడు యూటిఎఫ్ మండల శాఖల సమావేశం నందిగామ ప్రాంతీయ కార్యాలయం కంచర్ల సుబ్బారావు భవనంలో జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పాల్వాయి శ్రీనివాస హరినాథ్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానం చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బదిలీల్లో కొత్తగా వచ్చిన డిడిఒలకు కోడులను కేటాయించి అక్కడ పనిచేసే

మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు

ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే ఇప్పించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి బకాయిలను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ నందిగామ, చందర్లపాడు మండల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శి గోనెగుంట్ల ఎల్లమందయ్య, చిన్నం నరసింహారావు, బి.శ్రీనివాసు నాయక్, గంగరాజు, బెనర్జీ, దేవర శ్రీనివాసరావు, గడ్డం లక్ష్మీనారాయణ, కొంచెం లక్ష్మీనారాయణ, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : అధిక వర్షాల వల్ల మునేరు వరద ఉధృతికి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నందిగామ మండలం కంచల గ్రామంలో మునేటి వరద ముంపునకు గురై దెబ్బతిన్న వరి, ఆకు కూరల పంటలను ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ పరిశీలించారు. కంచల గ్రామంలో సుమారు వెయ్యి ఎకరాల పైబడి వరి, ఆకు కూరల పంట సాగు నడుస్తోంది కానీ ఈ యొక్క వరద ముంపులో చాలా పంట పూర్తిగా ధ్వంసం అయిపోయిందని వాపోయారు. గ్రామంలో సుమారు రెండున్నర మూడు వేల మంది ముఖ్యంగా కంచల గ్రామం నుంచి బయటికి రాకపోకలు సాగిస్తున్నారని, ఆకుకూర పంటలు అనేక రకాలుగా ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్నాయని అలాంటిది గ్రామానికి పది సంవత్సరాలుగా బస్సు సౌకర్యం ఎందుకు తీసేసారని అన్నారు. పలుమార్లు ఈ వరదలకు గురవుతున్న ప్రాంతాన్ని ఇకనైనా దష్టి సారించి భవిష్యత్తులో ఎటువంటి పునరావడం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ, నందిగామ పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ తాటి వెంకటకష్ణ, నియోజకవర్గ నాయకులు, 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

సోనీ శక్తివంతమైన స్పీకర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : సోనీ ఇండియా ఆధ్వర్యంలో కొత్త ఎస్ఆర్ఎస్ 800 శక్తివంతమైన స్పీకర్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ సెంటర్ షోరూమ్ ప్రతినిధి రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈస్పీకర్ బిగ్గరగా, స్పష్టమైన ధ్వనితో పార్టీ కోసం రూపొందించబడిన స్పీకర్ అన్నారు. చలనచిత్రం లేదనా టెలివిజన్ షోను ఆస్వాదిస్తున్నపుడు ఈస్పీకర్ ఏది వింటున్నా శక్తివంతమైనదిదగా గదిని నింపే సౌండ్‌ను అందిస్తుందన్నారు. నగరంలోని ఎం.జి.రోడ్డు సోనీ షోరూమ్‌తో పాటు అన్ని ఎలక్ట్రానిక్ స్టోర్లలోనూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ట్యాంకుల ద్వారా తాగునీరు

పెనుగంచిప్రోలు: ఎగువున ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వారం రోజులుగా స్థానిక మున్నేరుకు భారీ వరద వచ్చి గ్రామపంచాయతీ మంచినీటి సరఫరా వ్యవస్థకు పూర్తిగా దెబ్బతిింది. గ్రామంలోని ప్రజలకు త్రాగునీరు కరువయ్యాయి. దీంతో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆదేశాలతో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి బజారుకు ట్యాంకుల ద్వారా మంచినీరు సరఫరా చేస్తు న్నారు. ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకు నిరంతరాయంగా వాటర్ ట్యాంకర్ల సహాయంతో త్రాగునీరు అందిస్తున్నారు.

ప్రజల ఇబ్బందులపై గ్రామ పర్యటన

ప్రజాశక్తి - వీరులపాడు : ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో జనసేన పార్టీ పిలుపుమేరకు జగనన్న కాలనీలో పేద బడుగు వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రామంలో పర్యటించి జగనన్న కాలనీ లబ్ధిదారులతో జనసేన నాయకులు ఆదివారం మాట్లాడారు. లబ్ధిదారులు జనసేన పార్టీ బంధానికి జగనన్న కాలనీలో జరిగిన అవినీతి అక్రమాలు పెద్ద ఎత్తున చోటుచేసుకు న్నాయని గ్రామానికి దూరంగా నివాస స్థలాలు కేటాయించారని గ్రామంలో చెరువును పూడ్చి సాగుదారులకి వరి పైరుకు నీరు అందనీయ కుండా రెండు సంవత్సరాల నుంచి రైతులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు పాల్గొన్నారు

2న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: 2న రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను జన్మదినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, కౌన్సిలర్ కొలగాని రాము, పార్టీ జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు మొరే వినోద్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. జగ్గయ్యపేట - చిల్లకల్లు మధ్య సుమారు 5 కిలోమీటర్లు మేర 14 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన ఫోర్ లేన్ రోడ్డును ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు దాడిశెట్టి రాజా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి, ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్థానిక ఉక్కు కళావేదికలో విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం (క్యాన్సర్, గుండె మరియు జనరల్ మెడిసిన్)ను కూడా వారు ప్రారంభిస్తారని తెలిపారు.

సర్పంచ్ చొరవతో రోడ్డు పనులు

పెనుగంచిప్రోలు: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి సమీపంలో మెయిన్ రోడ్డుపై ఆర్అండ్‌బి రహదారులకు గుంతలు బడి తీవ్రంగా దెబ్బ తిన్నాయి.. ఈ విషయమై తీవ్రంగా స్పందించిన సర్పంచ్ వేల్పుల పద్మకుమారి విషయాన్ని ఆర్అండ్‌బి అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళారు.. ఆర్అండ్‌బి అధికారులు స్పందించక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆదేశాలతో సర్పంచ్ పద్మ కుమారి ఆదివారం తానే రంగంలోకి దిగి ట్రాక్టర్లతో గలస కంకరను రోడ్డుపై పోయించి జెసిబితో చదును చేయిస్తున్నారు. సామినేని ఉదయ భాను ఆ రోడ్డును పరిశీలించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, రవికుమార్‌లను అభినందిం చారు. అలాగే ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు.

దేశ ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలి

డిగ్రీ పట్టాలు అందజేస్తున్న ప్రసాదరాజు

జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రసాదరాజు

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, దేశ ప్రగతిలో భాగస్వాములవ్వాలని జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మొదటి గ్రాడ్యుయేషన్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేసిన అనంతరం జేఎన్టీయూకే వీసీ డాక్టర్ ప్రసాదరాజు ప్రసంగిస్తూ.. విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. జయాపజయాల నుంచి నిరంతరం నేర్చుకుంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉషారామ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అనిల్ సుంకర మాట్లాడుతూ, తమ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. 2008లో తమ విద్యాసంస్థను నెలకొల్పామని, ఉషారామ ఇంజనీరింగ్ కాలేజీకి జేఎన్టీయూకే నుంచి శాశ్వత అఫిలియేషన్ లభించిందని చెప్పారు. తమ కళాశాలకు నాక్ 'ఎ' గ్రేడ్ లభించిందని, ప్రతిష్ఠాత్మక ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ సాధించామని వెల్లడించారు. 2019లో కళాశాలకు అటానమస్ హోదా లభించిందని గుర్తుచేశారు. ఐబీఎంతో ఒప్పందం చేసుకున్న రాష్ట్రంలోని ఏకైక కళాశాలగా ఘనత వహించిన ఉషారామ విద్యార్థులు ఐబీఎం శిక్షణతో ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలను సాధించినట్లు అనిల్ సుంకర తెలిపారు. ఉషారామ ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్వి ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. మన భవిష్యత్తుకు రూపశిల్పులం మనమేనని, మనం తీసుకునే నిర్ణయాలే మన జీవన గమనాన్ని నిర్దేశిస్తాయని అన్నారు. తల్లిదండ్రులు, టీచర్లు, మార్గదర్శకుల సహకారాన్ని విస్మరించకుండా జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. తమ విద్యార్థుల విజయం పట్ల తాము నిరంతర గర్విస్తూ ఉంటామని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషారామ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కే రాజ శేఖర రావు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయినంపూడి డ్రెయిన్లో వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం చినముత్తేవిశివారు కోలెంటి వారి గూడెం వద్ద అయినంపూడి డ్రైన్లో గేదెల్ని కడుగుతూ జారీ పడిపోయి గల్లంతయిన వ్యక్తి ఉదంతం వెలుగు చూసింది. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం ఐదు గంటలు దాటిన తర్వాత జరిగిందని ఆ గ్రామస్తులు తెలిపారు. కోలంటి వాని గూడెం చెందిన ఉడుముల రాము (42) పాడిపశువులను కడగడానికి గేదెలకోడు డ్రైన్ లో దిగాడు. అయితే నీటి ప్రవాహం ఉదతంగా ఉన్న ఆడ్రైన్ లో కాలు జారి పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న మొవ్వ అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైర్ ఆఫీసర్ కె వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో వెతికారు. కాలవలో గల్లంతయిన వ్యక్తి ఆచూకీ తెలియలేదని అగ్రిమాపక శాఖ అధికారి తెలిపారు. ఈ సంఘటన సమాచారాన్ని అందుకున్న మండల తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, కూచిపూడి ఎస్ఐ డి సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలను పర్యవేక్షించారు. లారీ డ్రైవర్ గా కొనసాగుతున్న ఉడుముల రాముకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

డిప్యూటీ మేయర్ దంపతులకు సత్కారం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక జవ్వారు పేటలోని యాదవ సేవా సంఘం కార్యాలయంలో ఆదివారం డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. 26 వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి డిప్యూటీ మేయరుగా ఎన్నికైన సందర్భంగా యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోనే డిప్యూటీ మేయర్ పదవి తనకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపాటి వెంకట్రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ రొండి శ్రీ కష్ణ యాదవ్, కొలుసు గంగాభవాని, నాలి మాధవరావు, నాలి శారద పాల్గొన్నారు.

చలో ఢిల్లీ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్లువిడుదల చేస్తున్న రాజేంద్రప్రసాద్, సర్పంచ్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు, సర్పంచ్లకు విధులు, హక్కుల సాధనతో పాటు సర్పంచ్లకు జరుగుతున్న అన్యాయాలపై చేస్తున్న పోరాటంలో భాగంగా ఆగస్టు 2న తలపెట్టిన సర్పంచ్ ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, సర్పంచ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వైవీ బీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ల సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్లు ఆదివారం సర్పంచ్లతో కలసి విడుదల చేశారు. ఈ సదర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్లకు నిధులు, విధులు, హక్కుల సాధనకు చేస్తున్న పోరాటం దిశగా ఢిల్లీలో కేంద్రంలో పెద్దలను కలసి డిమాండ్లు తెలియజేస్తామన్నారు. సచివాలయ, వలంటీరు వ్యవస్థ సర్పంచ్ల అధీనంలోకి తీసుకురావాలని, రాష్ట్రప్రభుత్వం దొంగిలించిన నిధులు రూ. 8629 కోట్లు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్లకు చేస్తున్న అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేందుకు ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని సర్పంచ్లు విజయవంతం చేయాలన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోలివసంతకుమార్, ఏపీ స్టేట్ సర్పంచ్ల సం ఘం అధికార ప్రతినిధి గల్లా తిమోతి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మండలి ఉదర్పాస్నర్ ఉరిమి సర్పంచ్ పంచకర్ల సురేశ్, బల్లిపర్రు సర్పంచ్ ఎన్.సుధాకర్, మద్దివాడ సర్పంచ్ ఫ్రాన్సిస్, జబర్లపూడి, సాయిపురం సర్పంచ్లు శేషవరప్రసాద్, ఎన్కె జానాభా షా పాల్గొన్నారు.

కొండలమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి ని ఆదివారం కృష్ణాజిల్లా న్యాయమూర్తి అరుణ సారిక అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆమెను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి యొక్క శేష వస్త్రములు, అమ్మవారి చిత్రపటం, ప్రసాదములను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు అందజేశారు. అలాగే అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి ధర్మ కర్తల మండలి చైర్మన్ శేషం గోపి, ఏర్పాట్లు పరిశీలించారు.

ఉయ్యూరు లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : లైన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు కు 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక శ్రీమతి నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు అధ్యక్షులుగా ఎం.డి. ఇస్మాయిల్, కార్యదర్శిగా నల్లా శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా పూర కిషోర్ కుమార్, కార్యవర్గ ప్రతినిధులు లైన్స్ సంస్థ సంప్రదాయం ప్రకారం ప్రమాణస్వీకారాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా 316B గవర్నర్ జె ఎన్ శంకర్ గుప్తా, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు, లయన్స్ ప్రతినిధులు .గద్దె శేషగిరిరావు, నూకల వెంకట సాంబశివరావు, వివిపిఎస్ ఆంజనేయులు వేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు

కృష్ణాజిల్లా హెచ్ఎంల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం కృష్ణా జిల్లా శాఖ ఎన్నికలు 2023-2025 సంవత్సరమునకు గాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడంకి నందు ఆదివారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి విజయ రామారావు తెలిపారు. కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులుగా యలమంచిలి శివ నాగ ప్రసాద్ హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ తాడంకి, ప్రధాన కార్యదర్శిగా కొమ్మూ విజయ్ హెచ్ఎం జడ్పిహెచ్ఎస్ వేలేరు, గౌరవ అధ్యక్షులుగా కె యస్ జగదీశ్వరరావు, కోశాధికారిగా సిహెచ్ వి రమణ రావు హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ చిన పాండ్రాక , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎండి మోమిన్ ఎంఈఓ -2 ఘంటసాల, జి డేవిడ్ రాజు ఎంఈఓ -2 నందివాడ, కె అనిత హెచ్ఎం జడ్పిహెచ్ఎస్ చిట్టి పాలెం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆర్వి రమణ హెచ్ఎం జార్జ్ కారినేషన్ హై స్కూల్ మచిలీపట్నం, హెడ్ క్వార్టర్ కార్యదర్శిగా సిహెచ్ ఏవి చంద్రశేఖర్ హెచ్ఎం జడ్పిహెచ్.ఎస్ చిన పాండ్రాక, మహిళా ప్రతినిధిగా ఎన్ కనకదుర్గ హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ తాడిగడప ఎంపికయ్యారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి ఉయ్యూరు : సమాజంలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయమని ఉయ్యూరు చైర్మన్ వి.సత్య నారాయణ అన్నారు. స్థానిక ఫ్లోరా స్కూల్ ఆవరణలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉయ్యూరు శాఖ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. సంస్థ చైర్మన్ కొలసాని రవికుమార్, అధ్యక్షునిగా చేవూరి రవిసుధాకర్, ఉపాధ్యక్షు డిగా సాకి రాజేష్, సెక్రటరీగా గుర్రాల వెంకట మధుసూదనరావు, కోశాధికారిగా గంటా ప్రవీణ్, జాయింట్ సెక్రటరీగా శ్రీబాబు, ఆర్.వెంకటేష్, మోహన్, రావూరి వెంకటేష్, పల్లె అశోక్ ప్రమాణ స్వీకారం చేశారు.

ముంపు పొలాల పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామంలోని నీట మునిగిన పంట పొలాలను స్థానిక ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పరిశీలించారు. పొలాలలోని నీరు కోడు కాలువ లోకి ప్రవహించేలా తక్షణమే కోడు కాలువ పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వెంటనే ప్రొక్లెయినర్ తో పూడికతీత పనులు ప్రారంభించారు. పూర్తిగా మునిగి పోయిన పంటభూములలో తిరిగి సాగు చేసుకోవడానికి కావాల్సిన విత్తనాలను ఏర్పాటు చేస్తామని రైతులకు భరోసానిచ్చారు.

నారు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ పార్థసారథి

క్రికెట్ కిట్లు అందిస్తున్న దృశ్యం

క్రికెట్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని రెండో వార్డుకు చెందిన చింటూ ఫ్రెండ్ సర్కిల్ బందానికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట తోట శ్యాం కిషోర్ నాయుడు క్రికెట్ కిట్లు బహూకరించారు. ఆదివారం సమస్త కార్యాలయం వద్ద చింటూ ఫ్రెండ్ సర్కిల్ బందం సభ్యులు ఏ మన శశి తుంగల రాజా సైకం వాసు బెల్లం కొండ కార్తీకులకు క్రికెట్ కిట్లను అందజేశారు. మునిపల్లి వెంకటేశ్వరరావు దామెర్ల నాగరాజు, పాస్టర్ ఎడి ప్రసాద్, సాయిఫణీంద్ర పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో 'స్పందన'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం పది గంటల 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలం లోని వడ్లమన్నాడు పరిసర గ్రామాల లో వరి పంట పొలాలు ముంపునకు గురై నేటికీ కూడా ముంపు పరిస్థితిలో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారికి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పిన్నేరు ప్రభాకర్ రావు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులు ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

మణిపూర్ అల్లర్లకు స్వస్తి పలకండి

సింగ్‌నగర్‌లో ఐద్వా ఆధ్వర్యాన ...

జగ్గయ్యపేటలో...

వన్‌టౌన్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన...

ప్రజాశక్తి తిరువూరు : మణిపూర్ మారణ హోమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ప్రధాన కారణమని కష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఆరోపించారు. తిరువూరు సత్య బిఈడి కళాశాలలో మణిపూర్ మారణ హోమం ఎందుకు జరిగింది? కారణం ఎవరు? అనే అంశంపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన సదస్సులో లక్ష్మణరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి, హత్య చేసిన సంఘటన 80 రోజులు అనంతరం జూలై 18న వీడియో బయటకు వచ్చేంతవరకు మణిపూర్‌లో ఏంజరుగుతుందో దేశ ప్రజానీకానికి, ప్రపంచ దేశాలకు తెలియకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తొక్కిపెట్టాయన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు, మేకల నాగేంద్రప్రసాద్, ఎల్. గంగాధర్, యుటిఎఫ్ నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు, న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

అజిత్ సింగ్ నగర్ : నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవీ, సెంట్రల్ కార్యదర్శి జి.ఝాన్సీ మాట్లాడుతూ మణిపూర్ ఘటన సభ్యసమాజం తలదించుకునే ఘటన అన్నారు. రెండు నెలలకుపైగా మణిపూర్ రావణకాష్టంలా మండుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదుపుచేయలేక చోద్యం చూస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని శాంతి భద్రతలు నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, ఆష, దేవీకుమారి, రత్నకుమారి, బేగం, పాల్గొన్నారు.

వన్‌టౌన్ : మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ వాటర్ ట్యాంక్ వద్ద ఆదివారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు నాయుకలు జ్యోతిబసు, బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడారు.

జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగుచున్న ఆటవిక, అమానుష, దారుణ, మారణకాండ, హత్య, అత్యాచారాలకు నిరసనగా గ్రామంలో శాంతియుత ర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మణిపూర్ అల్లల్లో అల్లర్లకు నిరసనగా మత చాదస్తవాదులను, వెంటనే అరెస్ట్ చేసి రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విజయవాడ : మణిపూర్ సంఘటనలకు నిరసనగా ఆదివారం విజయవాడ ముత్యాలంపాడు అంబేద్కర్ కాలనీలో ప్రదర్శన నిర్వహించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), అంబేద్కర్ కాలనీ యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శన రెండో లైను నుండి ప్రారంభమై గవర్నమెంట్ ప్రెస్ వరకూ సాగింది. అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నాలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ మణిపూర్‌లో కేంద్రంలోను, రాష్ట్రంలోనూ ఉన్న బిజెపి ప్రభుత్వాలు మణిపూర్‌లో విద్వేషాలు సృష్టించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ పెద్దలు పెజ్జం ప్రకాశరావు, కెవిపిఎస్ నాయకులు జి.మోతీ, ఎపిడబ్ల్యుజెఎఫ్ నగర కార్యదర్శి ఎం.బి.నాథన్, కాలనీ పెద్దలు, యువకులు సిహెచ్.కృష్ణయ్య, టి.మనోహర్, కనమాల క్రాంతి, గోగులమూడి కృప కుమార్, పలువురు అంబేద్కర్ కాలనీ యువకులు పాల్గొన్నారు.

విజయవాడ ముత్యాలంపాడులో కెవిపిఎస్ ఆధ్వర్యాన...

భవానీపురం : పశ్చిమ నియోజకవరగం 43వ డివిజన్‌లోని ఊర్మిళానగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో కళ్లకు గంతలు కట్టుకుని ఆదివారం ఆయన సత్యాగ్రహ నిరాహారదీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మీడియాతో మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు దేశం యావత్తూ ఖండిస్తోందని అన్నారు. మణిపూర్‌లో శాంతి భద్రతలను పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీదేశం ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్ఎన్.శివరంజని, ట్రస్ట్ ఏపీ అధ్యక్షురాలు బి.భారతి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : మణిపూర్‌లో విద్వేషాలు తగ్గాలని, అందరూ ఐక్యంగా ఉండాలని కోరుతూవాంబేకాలనీలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున క్రైస్తవ సంఘాల నాయకులు క్రైస్తవులు హాజరయ్యారు.

కళ్లకు గంతలతో నిరాహారదీక్ష చేస్తున్న గాంధీనాగరాజన్

నిరసన వ్యక్తం చేస్తున్న రైల్వే కాంట్రాక్టు కార్మికులు

రైల్వే కాంట్రాక్టు కార్మికుల పోరాటానికి మద్దతివ్వండి

ప్రజాశక్తి - వన్‌టౌన్

విజయవాడ రైల్వే స్టేషన్లో పద్మావతి, రక్షక్ కాంట్రాక్టు సంస్థలు విధుల నుండి ఆపిన పాత వారి స్థానంలో నియమించి పనిచేయిస్తున్న కొత్త కార్మికులను పనిలో ఆపి, 15 ఏళ్లుగా పనిచేస్తున్న పాత కార్మికులను పనిలోకి తీసుకోవాలని కోరుతూ ఆదివారం మస్టర్ పాయింట్ వద్ద కార్మికుల నిరసన కార్యక్రమం కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సి.ఐ.టి.యు) ఆధ్వర్యలో జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. ఎన్ టి అర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 14 నుండి కార్మికులు ఆందోళనా కార్యక్రమాలు చేస్తున్నారని, యూనియన్ నాయకత్వం, కార్మికులు కాంట్రాక్టర్లను ఎన్నిసార్లు కలిసి అడిగినా సమస్యను పరిష్కారం చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు సంస్థలు పని ఇచ్చే వరకు పోరాటాన్ని ఆపమని, కొనసాగిస్తామన్నారు. ఈ పోరాటానికి కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, కార్మిక శ్రేయోభి లాషులు మద్దతు ఇవ్వాలని కోరారు.

అలరించిన కూచిపూడి నృత్యాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ధర్మపథంలో భాగంగా ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో గల వేదికపై విజయవాడ అశోక్‌నగర్‌కు చెందిన నృత్య కళాబృందం నేతృత్వంలో కూచిపూడి ప్రదర్శనలు జరిగాయి. వినాయక కౌతం, జతిస్వరం, చూడరండమ్మ, శృంగార లహరి కీర్తనమే, ఆదివో అల్లదివో, జానపద నృత్యం, గోహితనామములు, వినాయక స్తుతి, మూషిక వాహన, అన్నమాచార్య కీర్తన వంటి కూచిపూడి భక్తిగీతాలను రమ్యశ్రీ, జోషిక, వేద్య, సాయి సహస్ర, పుష్పలత చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురు భక్తులను అలరించాయి.

వోకార్డ్ విస్తరణకు ప్రణాళిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఫార్మాస్యూటికల్ బయోటెక్నాలజీ కంపెనీ వోకార్డ్ తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సంస్థ ఇన్‌ఛార్జి ఈశ్వర్ .కె.తెలిపారు. సంస్థ కార్యాలయంలో ఆదివారం మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో భాగంగా సీరంతో వ్యాక్సిన్ ఒప్పందంతో పాటుగా, వ్యాపారాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకుగాను నోవెల్ యాంటీబయాటిక్స్ రీసెర్చ్ కూడా ప్రారంభించినట్లు తెలిపారు.

పిల్లల అక్రమ రవాణాను నిరోధించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యధిక పిల్లల అక్రమ రవాణా కేసులు ఉన్న మొదటి మూడు రాష్ట్రాల్లో ఎపి కూడా ఉందని గేమ్స్ 24 సెవెన్ సంస్థ వ్యవస్థాపకులు త్రివిక్రమన్ థంపి అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన వివరాలను తెలియచేశారు. కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్, గేమ్స్ 24 సెవెన్ సంస్థ సంయుక్తంగా ది చైల్డ్‌ట్రాఫికింగ్ ఇన్ ఇండియా నివేదిక ప్రకారం పిల్లల అక్రమ రవాణా అధికంగా ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఉందని సూచించిందని తెలిపారు. కెయస్‌సియస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ కుమార్ మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది ఆందోళన కలిగిస్తున్నప్పటికీ నివారించాల్సి ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దీనిపై జాగ్రత్త వహిస్తూ పిల్లలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడకు చెందిన న్యాయవాది రాయసం ఆదిశేషు విఠల్‌బాబు దారుణ హత్యను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కోటేశ్వరరావు, సంపర దుర్గా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండిచారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఈ నెల 20న ప్రకాశం జిల్లా అద్దంకి కోర్టుకు హాజరయిన న్యాయవాది ఆదిశేషు విఠల్‌బాబును భూ వివాదంలో ప్రత్యర్థి కమల్‌బాబు అనే వ్యక్తి నమ్మించి, అతి కిరాతకంగా హత్య చేశాడని అన్నారు. ఈ ఘటన పట్ల నిష్పాక్షికంగా విచారించి, నిందితుడికి శిక్షపడేలా పోలీసుల చర్య తీసుకోవాలని కోరారు.

పిపిపి మోడ్ వద్దు... విఎంసి ముద్దు..

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ విలువైన ఆస్తులు, సంస్థలను పిపిపి పద్ధతిలో ప్రయివేటు వ్యక్తలకు కట్టబెట్టేలా సోమవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో నిర్ణయాలు చేస్తే వాటిని అడ్డుకుంటామని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో విపక్షాల సభ్యులకు అవకాశం కల్పించి, కౌన్సిల్ అజెండాపై సమగ్రమైన చర్చ జరిగే విధంగా మేయర్, అధికారపక్షం సభ్యులు వ్యవహరించాలని కోరారు. రూ.40 కోట్ల అంచనా విలువ కల్గిన డీస్నీల్యాండ్‌లో ఏర్పాటు చేసే విధంగా దానిని 33 సంవత్సరాలకు పిపిపి పద్ధతిలో ప్రయివేటు వాళ్లకు దారాదత్తం చేయడానికి ఈ కౌన్సిల్ అజెండాలో ఒక అంశంగా తీసుకొచ్చారని అన్నారు. అలాగే ప్రస్తుతం విద్యాధరపురంలోని విఎంసి ఆధ్వర్యంలో నడుస్తున్న కబేళాను రూ. 14 కోట్ల అంచనా విలువతో ఆధునీకరణ చేసి, 20 సంవత్సరాలకు పైగా పిపిపి పద్ధతిలో ప్రయివేటు వారికి కట్టబెట్టాలని, ఆటోనగర్ ఎస్‌టిపి ప్లాంట్‌ను రూ.40 కోట్లతో ఆధునీకరణ చేసి, దానినీ కూడా ప్రయివేటు వాళ్లకు అప్పగించాలని, కెఎల్ రావు పార్కును అభివృద్ధి చేసి ,10 సంవత్సరాల పాటు రూ.22.50 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి చేసి, కెఎల్ రావు పార్కును సైతం పిపిపి మోడ్‌లో ప్రయివేటు వాళ్లకు ఇచ్చేదిశగా కౌన్సిల్‌అజెండాలో పొందుపరచడం అత్యంత దారుణమని, విఎంసికి నష్టం కల్గించే అంశాలను కౌన్సిల్ వేదికగా, బయట కూడా సిపిఎం అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ఈ అంశాలతో పాటు ఇతర భారాలు, సీజనల్ వ్యాధులు, వీధికుక్కల నివారణ తదితర అంశాలపై చర్చించడానికి విపక్షాలకు సమయం కేటాయించాలని సత్యబాబు కోరారు.

గెలుపు కోసం కార్యకర్తలు కృషిచేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు జనసేన పార్టీ గెలుపు కోసం బలంగా పనిచేయాలని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం 48వ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమంలో మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లా డుతూ పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ కార్యకర్తల భవిష్యత్తుకు భద్రత, భరోసా కల్పించడానికి క్రియాశీలక సభ్యత్వం ఏర్పాటు చేశారని, ఎవరికైనా ప్రమాదం సంభవిస్తే ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా, రూ. 50 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి వర్తిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో అన్ని ప్రధాన సమస్యలపై ప్రజల పక్షాన అండగా నిలబడిన పవన్‌కళ్యాణ్‌కి ప్రజల నుండి సంపూర్ణ మద్దతు వచ్చిందన్నారు. జనసేన పార్టీ తరపున పోతిన మహేష్ గెలుపు కోసం బలంగా పనిచేద్దామని అన్నారు.

విద్యార్థులకు హ్యూమన్ ట్రాఫికింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం లోని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఆదివారం వాసవి మహిళా మల్లేశ్వరి ఆధ్వర్యంలో హ్యూమన్ ట్రాఫికింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కాలంలో విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కోవడానికి పలు సూచనలు అందించారు. విద్యార్థులు మంచి సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాల న్నారు. గురువులను, పెద్దల పట్ల గౌరవంగా మెలగాలని, ఉన్నత విద్యను అభ్యసించటం ద్వారా భావిభారత పౌరులుగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు నమోదు చేస్తున్న బూత్‌కన్వీనర్లు

తూర్పు దళితవాడలో ఓటర్ వెరిఫికేషన్

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక తూర్పు దళితవాడలో ఆదివారం సాయంత్రం ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. 48వ బూత్‌లో బిఎల్ ఓ ముత్యాల గోపాలకష్ణ ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఇంటిపేరు, పేరు, డోర్ నెంబర్, తదితర అంశాలను పరిశీలించి, దొర్లిన తప్పిదాలను సవరిస్తూ, సంబంధిత పత్రాల్లో నమోదు చేశారు. బూత్ కన్వీనర్లు వేల్పుల రామారావు, కోటా రవి పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసనలు

కలెక్టర్‌రేట్ వద్ద నిరసన చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

గుడివాడలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మణిపూర్ దారుణ, మారణ కాండాను ఆపాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ కష్ణా జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఏ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్న హింసను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విపలం అయిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో అతి చిన్న రాష్ట్రం మణిపూర్ రెండు తెగల మధ్య ఉన్న సున్నితమైన వాతావరణాన్ని ఆసాంఘిక శక్తులకు తావు లేకుండా శాంతియుత వాతం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు బి.కనకరావు మాట్లాడుతూ మణిపూర్ హింస భారత దేశ చరిత్రలు మాయని మచ్చా అన్నారు.ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండి పడ్డారు. ఇప్పటికైనా అల్లర్లను ఆపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సహధ్యక్షులు జొన్నలగడ్డ ఝాన్సి మాట్లాడుతూ మణిపూర్ లో జరిగిన హింసను యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతి కి గురిచేసిందన్నారు. ఐక్యరాజ్యసమితిలో, పార్లమెంట్ లో వాదోపవాదాలు జరిగాయని ఇప్పటికైనా మణిపూర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో యుటి ఎఫ్,సహధ్యక్షులుఎండి షౌకత్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్, జిల్లా కార్యదర్శులు,మండల అధ్యక్ష ,కార్యదర్శులు పాల్గొన్న ఈ నిరసన కార్యక్రమానికి ఐద్వా కష్ణా జిల్లా కార్యదర్శి వి. జ్యోతి, మరియు కె.సుజాత లు సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-గుడివాడ :** మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్ల వల్ల రాజ్యాంగ ఉల్లంఘటన జరుగుతోందని, మహిళలను నగ్నంగా ఊరేంగిస్తు మానవ హక్కులను కాలరాస్తున్నరని వాటిని అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గుడ్‌మెన్‌పేట విచారణ(ఆర్‌సియం-2) విచారణ గురువు ఫాదర్ మందపాటి లూయిస్‌రాజు అధ్వర్యంలో 20 గ్రామాల ప్రజలతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఆదివారం గుడ్‌మెన్‌పేటలో అవిలాపూరి చిన్న తేర్జిమ్మ (ఆర్‌సియం-2) ఆధ్వర్యంలో స్థానిక కొతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి శాంతి ర్యాలీని బసుస్టాండు, మార్కెట్ సెంటర్‌ల మీదుగా నెహ్రూచౌక్ వరకు నిర్వహించారు. హోలీక్రాస్ సూపిరియర్ సిస్టర్ మేరికోవిలా, కౌన్సిల్ సభ్యులు బేజం సువర్ణరాజు, తోట బేనర్జీ, డెక్క భూషణం పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి ఆధ్వర్యలో రౌండ్ టేబుల్ సమావేశం

మణిపూర్ సంఘటనలపై సాహితీ స్రవంతి అధ్వర్యలో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సాహితీ స్రవంతి అధ్యక్షులు లంక సురేంద్ర అధ్యక్షత వహించి మాట్లాడుతూ మణిపూర్ లో రెండు గిరిజన తెగల మధ్య విభేదాలను మత ఘర్షణలు గా సష్టించి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి గిరిజన ప్రాంతాల్లోని విలువైన ఖనిజాలు కబ్జా చేయటానికి వేసిన పథకం అన్నారు. సాహితీ మిత్రులు ఆంధ్రబ్యాంక్ (యూనియన్ బాంక్) అసిస్టెంట్ మేనేజర్ కవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మణిపూర్ ఘర్షణల వల్ల దేశ సమైక్యత సమగ్రత దెబ్బతింటుందన్నారు. కవులు పీటర్ ,సాయిలక్ష్మి,సురేంద్ర, మాల్యాద్రి కవితలను చదివి వినిపించారు. కళాకారుల సమాఖ్య నాయకులు, నవ్యఆంధ్ర దళితసేన లిటరరీ క్లబ్, సంఘాలు, బి.ఎస్.ఎన్. ఎల్. యూనియెన్, ఆవిర్నేని వెంకటేశ్వరరావు, బి.విశ్వేశ్వరరావు, కొమ్ముల సురేష్, రాంబాబు, ఆర్.జోషి, మనిమిత్ర, ఎస్.నాగేశ్వరరావు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు మండల పరిధిలోని క్రైస్తవ సంఘాలు మణిపూర్ క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఆదివారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు. ఉయ్యూరు పట్టణంలోని స్థానిక ఐబిఎంబి చర్చ్ నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీ ఉయ్యూరు ప్రధాన సెంటర్ నాలుగు రోడ్ల కూడలి యందు మానవ హారం తో శాంతియుతంగా నిరసన తెలిపారు. ఉయ్యూరు మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రాజేష్ మాచవరపు ఉపాధ్యక్షులు రెవ జాన్ క్రాస్, హోసన్నా మినిస్ట్రీస్ వరప్రసాద్ , కల్వరి మినిస్ట్రీస్ జాకబ్ జాన్ రెవ పాల్ మార్క్, ఫెలోషిప్ సెక్రటరీ రవికిరణ్ ట్రెజరరు పి.రాజేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మణిపూర్ ఘట నలపై మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో రక్షణ సైన్యం, సీఎస్ఐ తదితర క్రైస్తవ సంఘ కాపరులు విశ్వాసులతో కలిపి స్థానిక రక్షణం సైన్యం చర్చి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుత నిరసన ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గుంద్రాజవరపు విజయ్ కుమార్, మహిళా మేజర్ రూతు కుమారి, సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ రాజేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సంఘం జెఏసి చైర్మన్‌గా ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సంఘ కష్ణా జిల్లా జె ఏ సి,చైర్మన్ గా, చిట్టురి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎన్ హెచ్ ఎం, ఉద్యోగుల జిల్లా జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అలాగే కో చైర్మన్‌లుగా షమ్మీ, గోపి, సుధాకర్, సహాయ కార్యదర్శులుగా నాగలక్ష్మి, రమణమూర్తి, వలి, సుబ్రమణ్యం, క్రాంతిలు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా ప్రసాద్ ,సారిక , వసంతరావు ,శివనాగరాజు ,కల్యాణి ,రామకష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఒకే క్యాడర్ ఒకే వేతనం ఉండాలని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ ఎం పరిధిలో 54 శాఖల్లో 108 విభాలుగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని వీరంతా ఒకే తాటిపైకి వచ్చి జెఏసిగా ఎ ర్పాటు అవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర జె ఏ సి చైర్మన్ దయామణి మాట్లాడుతూ ఈ దేశంలో అనేక రాష్ట్రాల్లో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేశారాని,అలాగే ఈ రాష్ట్రంలో 22 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని వీరందరినీ రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగులకు హెచ్ ఆర్ సెల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ జిల్లా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జెఏసి చైర్మన్ రత్న రాజు,,రాష్ట్ర కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వైస్ చైర్మన్ సి హెచ్ ఎన్ దేవేంద్ర, రాష్ట్ర స్టాఫ్ నర్స్ సంఘ వైస్ చైర్మన్ సౌమ్య రేఖ, రాజశేఖర్,సహాయ కార్యదర్శి నాగలక్ష్మి గోపి కష్ణ,లు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కృష్ణా జిల్లా అధ్యక్షులు డి మణిపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం నందు విద్యుత్ ట్రేడ్ యూనియన్ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మణిపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ ఎనర్జీలకు ప్రొఫెషన్ డిక్లేర్ చేయాలని, ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబంలో ఒకటి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిలిప్, అంగన్వాడి ఆశ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ రమాదేవి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అఖిలభారత ప్రజాతంత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.జ్యోతి.కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ ,హెల్త్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ పవన్ ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి.గోపాల్‌రావు, పవన్ కుమార్ లు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనిపోరాటానికి మద్దతు తెలిపారు.

జనసేనలోకి చేరిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక దళిత నాయకుడు మేడా విజయ్ ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పులిపాక ప్రకాష్, బుల్లా త్యాగరాజు కింగ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడివాడ : నందివాడ మండలంలో టిడిపి నాయకుడు వేనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు విశేషస్పందన లభించింది. ఆదివారం నందివాడ మండలం లోని అన్నమనపూడి పంచాయితి పరిధిలోని గోంగళమూడి గ్రామం లో వెనిగండ్ల రాము అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాపును మాజీ మంత్రలు పిన్నమనేని వెంకటేశ్వరరావు, యెర్నేని సీతాదేవి, అర్బన్‌బ్యాంకు చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ)లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 విభాగాల్లో పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, కైలే సుబ్బారావు, రాధాకష్ణ, నాయకులు అందుగల యేసు పాదం, కూచిపూడి సత్యం, అరికేపూడి రామశాస్త్రులు, పెద్దబాబు పాల్గొన్నారు.

పుట్‌బాల్ పోటీల్లో 'సెయింట్ జాన్స్' ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లా పుట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్ 13 బాలుర ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. పోటీల ఫైనల్స్‌లో తలపడిన సెయింట్ ఫ్రాన్సిస్ మచిలీపట్నం జట్టు అలాగే సెయింట్ జాన్స్ గన్నవరం జట్లు 01 -01తో డ్రా అయ్యాయి. దానితో ఒక్క సారి మాత్రమే గత పోటీలలో డ్రా అయినా సెయింట్ ఫ్రాన్సిస్ జట్టు ను విజేత గా టెక్నికల్ ప్రకటించిది. రెండు సార్లు డ్రా అయిన సెయింట్ జాన్స్ గన్నవరం జట్టును ద్వితీయ స్థానంగా ప్రకటించారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని విజేతలకు షీల్డ్, మెడల్స్ ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పుట్ బాల్ సంఘం అధ్యక్షులు అనీల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ భవిష్యత్ లో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్క క్రీడా కారుడికి ఉత్తమ శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో రాణించే విధంగా జిల్లా సంఘం కషి చేస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు దుర్గా ప్రసాద్, సభ్యులు మణి మస్తాన్, సీనియర్ క్రీడా కారులు నిడమర్తి నాగేశ్వరరావు, శేఖర్, శిక్షకులు జనంజన రాజు ఫిజికల్ డైరెక్టర్ ధనియాల నాగరాజు,అరుణ తదితరులు హాజరయ్యారు.

చిన్నపాటి వర్షానికే బందరు జలమయం

- **అభివృద్ధిపై కొరవడిన ముందుచూపు**

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : నగరపాలక సంస్థ అధికారులకు ముందు చూపు కొరవడిందని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో బందరు నగరం ముంపునకు గురౌతోందని, వర్షం వస్తే చాలు నగరం చిత్తడవుతుందని నగర వాసులు విరుచుకుపడుతున్నారు. వేసవిలో చేపట్ట వలసిన డ్రైనేజీల్లో పూడికతీత పనులు ఆలస్యంగా చేపట్టి, వర్షాలు పడటంతో అధికారులు, సిబ్బంది ఉరుకులు పరుగులు తీస్తున్నారు. వర్ష బీభత్సానికి నగరం అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు సైతం మునక గురయ్యాయి. వర్షాలకు అంటు వ్యాధుల భయం జనాన్ని పీడిస్తోంది. నగరం చెత్తా చెదారం పెరిగి ముంపుతో కంపు కొడుతుంది. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలో ప్రతి ఏటా వేసవిలో డ్రైనేజీల్లో పూడిక తీత పనులను చేపట్టేవారు. ఈ ఏడాది కూడా ఏప్రిల్ మొదటి వారంలో మొదలైన పనులు జులై 20 వ తేదీ వరకు కూడా పూర్తి కాలేదు. ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు డ్రైనేజీల్లో నీరు పొంగి పొర్లుతూ రోడ్లపై ప్రవహించింది. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వర్షం వస్తే చాలు ఆ ప్రాంత వాసులు భయపడి పోతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, కాలనీలు, తదితర ప్రాంతాలు వర్షాలు వస్తే ముంపునకు గురౌతున్నాయి. వాహనాలు మొరాయించి మరమ్మతులకు గురౌతున్నాయి. సుందరయ్య నగర్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, గుమస్తాల కాలనీ, తదితర లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా వర్షపు నీటితో నిండడమే గాక, ఇళ్లల్లోకి కూడా నీళ్లు చేరాయి. విస్తారంగా వర్షాలు కురియడంతో అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. నిల్వ ఉన్న నీటిని బయటకు తీసివేసే కార్యక్రమం చేపట్టారు. కాగా వర్షం తగ్గి మూడు రోజులు కావస్తున్నా లోతట్టు ప్రాంతాల్లోని వార్డులలో నీరు నిల్వ ఉండి అక్కడ నివసిస్తున్న ప్రజలు బయటకు రావడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. దోమల వల్ల పిల్లలకు, పెద్దలకు, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, మొదలగు అంటూ వ్యాధులు వ్యాపిస్తాయేమోనని భయాందోళనలో ఉన్నారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికార వైసీపీ నాయకులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, డ్రైనేజీలు, రోడ్డుకు, ముంపుకు గురైన ప్రాంతాలు శుభ్రపర్చే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

ఖరీఫ్‌కు పుష్కలంగా నీరు

రొయ్యు చెరువులు కూడా ఉన్నాయి.

ప్రశ్న: ఒ అండ్ ఎం పద్ధతిలో చేయాల్సిన వర్క్స్ ఎన్ని?

జవాబు: కెనాల్స్‌లో అల్లుకుపోయిన తూటికాడ, గుర్రపుడెక్క, నాచును తొలగించడానికి ఒఅండ్ ఎం పద్ధతిలో మొత్తం రూ. 29.29 కోట్ల అంచనా విలువతో 151 వర్క్స్ చేయాల్సి ఉంది. వీటిల్లో షట్టర్ల రిపేర్లు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు 20 శాతం పనులు పూర్తయ్యాయి. ఒక్కో మేజర్ పరిధిలో రూ. 10 నుంచి 15 లక్షల వరకు వర్క్స్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ప్రారంభించి, వచ్చే మే మాసం వరకు చేస్తూనే ఉండాలి. కృష్ణా వెస్ట్రన్ కెనాల్ (కె డబ్ల్యు), కృష్ణా ఈస్ట్ బ్యాంక్(కెఇబి), కృష్ణా సెంట్రల్ (కెసి), డ్రైనేజి డివిజన్ పరిధిలో ఈ పనులు చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఈ పనులకు ఏ నిధులు కేటాయించారు?

జవాబు: ఇరిగేషన్ శాఖ పరిధిలోని "కాడ" (కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) సంస్థ నుంచి ఈ నిధులను కేటాయిస్తారు.

ప్రశ్న: నీటి శిస్తు ద్వారా ఇరిగేషన్‌శాఖకు ఎన్ని కోట్లు చెల్లించాల్సి ఉంటుంది?

జవాబు: కృష్ణా డెల్టా పరిధిలో సుమారు రూ. 26 కోట్ల వరకు వాటర్ సెస్ రావాల్సి ఉంటుంది. నీటి తీరువా డబ్బులు ప్రభుత్వం నుంచి కాడాకు, అక్కడ నుంచి ఇరిగేషన్ విభాగంనకు మంజూరు చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: కృష్ణా రిటైనింగ్ వాల్ ఫేజ్-3లో ఇప్పటి వరకు నిర్మాణ పనులు ఎంత వరకు జరిగాయి? ప్రస్తుతం జరుగుతున్నాయా?

జవాబు: ఫేజ్-3 కింద 25 శాతంకు పైగా రిటైనింగ్ వాల్ నిర్మాణపు పనులు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు బ్రేక్ పడింది. దీనికి నిర్దేశించిన కాల పరిమితి 24 నెలలు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి. రూ. 138 కోట్ల అంచనా విలువతో చేపట్టిన ఈ పనులు 1050 మీటర్ల పొడవు, 10.76 మీటర్ల ఎత్తున గోడ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది.

36 మందితో ఐలు నూతన కమిటీ

అధ్యక్ష, కార్యదర్శులుగా వేము కోటేశ్వరరావు, సంపర దుర్గా శ్రీనివాసరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-విజయవాడ: ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఉమ్మడి కృష్ణాజిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా వేము కోటేశ్వరరావు, సంపర దుర్గా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లోని పరిమి మల్లిఖార్జునరావు సభా ప్రాంగణంలో ఐలు 12వ జిల్లా మహాసభ జరిగింది. 36 మందితో నూతన కమిటీ ఏర్పడింది. గౌరవాధ్యక్షులుగా ఆలూరు సుధాకరరావు ఎన్నికయ్యారు. ముందుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా, దానిపై చర్చించిన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జిల్లాలోని వివిధ భార్ అసోసియేషన్ల నుంచి 150 మంది న్యాయవాదులు, వారిలో ఎక్కువ మంది మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. మహాసభనుద్దేశించి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాలు, జాతుల మధ్య ఉన్న వైరుధ్యాలను రూపుమాపిన తరువాతనే యూనిఫాం సివిల్‌కోడ్ అమలు చేయడం సాధ్యమని, ముందుగా ప్రభుత్వాలు ఈ పని చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయటం కోసం తొందర పడటం సరైన చర్య కాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెబి సుందర్, ఐలు సీనియర్ నాయకులు ఆవుల వెంకట్రావ్, బొమ్మసాని రవి, చిలువేరు మార్కొండయ్య, అల్లం పద్మనాభం, చింతా నాగరాజు, ఐఎఎల్ రాష్ట్ర నాయకురాలు, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి బి జయమ్మ పాల్గొన్నారు.

మహాసభలో పలు తీర్మానాలు చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి చట్టసభల్లో ఆమోదించాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.పది వేలు స్టైఫండ్ ప్రభుత్వం చెల్లించాలని, మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు రూ.పది లక్షలు వెల్ఫేర్ ఫండ్ రూపంలో చెల్లించాలని, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ న్యాయవాదులకు అందించే స్టైఫండ్‌ను అర్హులయిన అభ్యర్థులందరికీ నెలకు ఎనిమిది వేలు చొప్పున ఇవ్వాలని, న్యాయ స్థానాల్లో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల, న్యాయ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విజయవాడ నగరంలో డెబిట్ రికవరీ ట్రిబ్యునల్, టాక్స్ ట్రిబ్యునల్ బెంచ్‌లను వెంటనే ఏర్పాటు చేసి, కక్షిదారులకు వ్యయ ప్రయాసాలను తగ్గించాలని, కోర్టు ప్రాంగణంలో మహిళా న్యాయవాదులకు, కక్షిదారులకు మౌలిక వసతులు కల్పించాలని, జర్నలిస్టు తులసిచంద్‌కు వచ్చిన బెదిరింపులను, మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన అమానవీయ, అతి హేయమైన దాడులను ఖండిస్తూ , దేశ ప్రధాని ఈ విషయంలో మౌనం వీడి దోషులను అరెస్ట్ చేసి, వారిని కఠినంగా శిక్షించాలని మహాసభ తీర్మానాలు చేసింది.

బ్యారేజీకి తగ్గిన వరద

ప్రజాశక్తి-విజయవాడ: ప్రకాశం బ్యారేజీకి వరద తీవ్రత తగ్గింది. ఆదివారం రాత్రి 9 గంటల సమయానికి 36,750 క్యూసెక్కుల వరద నీరు బ్యారేజికి చేరుతుండగా, దానిలో 37,671 క్యూసెక్కుల వరద నీటిని 50 గేట్లను ఒక అడుగు ఎత్తుకు ఎత్తి దిగువకు పంపిస్తున్నారు. ఎగువన తెలంగాణాలోని మున్నేరు, కట్టలేరు, వైరా తదితర వాగుల నుంచి వరద నీరు క్రమంగా తగ్గుతుందని, ఈ క్రమంలో బ్యారేజికి వరద నీరు తగ్గిందని బ్యారేజీ అధికారులు వివరిస్తున్నారు.

విద్యుత్ భారాలపై ప్రజా బ్యాలెట్

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా ఆదివారం మహంతిపురంలో ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. ఈ ప్రజా బ్యాలెట్‌లో పలువురు పాల్గొని తమ నిరసను బ్యాలెట్ ద్వారా తెలియపర్చారు. ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ కంపెనీలకి రాయితీలు ప్రోత్సాహకాలను అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. పెరుగుతున్న టమాటా రేట్లు కూరగాయల రేట్లు సామాన్యుల పరిస్థితి దుర్భరంగా మారిందని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలతో పాటు సమానంగా కరెంట్ బిల్లు పెరుగుతున్నాయన్నారు. ప్రజలు 2014 నుండి కట్టి వేసిన బిల్లుకు మరల ట్రూ అప్ చార్జీలు సర్దుబాటు చార్జీల పేరుతో దారిదోపిడి చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాటకు కట్టుబడి ఉండకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజల్ని మోసం చేసి వేల కోట్ల రూపాయలు భారాలు వేయటం సరికాదన్నారు. కరెంటు చార్జీల బారాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ సిపిఎం నాయకులు వి. శ్రీను, సి.హెచ్. దుర్గారావు, బి. సూర్యనారాయణ, ఎ. శ్రీను, బి. రామ్ ప్రసాద్ పాల్గొని ప్రజా బ్యాలెట్‌ను నిర్వహించారు.

మెనూ అమలు భారం

గురువారం సాంబార్ బాత్, నిమ్మకాయ పులిహోర, టమాటా పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగిజావ, శుక్రవారం ఉడికించిన అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కి, శనివారం ఆకుకూర అన్నం (పాలకూర, కొత్తిమీర, కరివేపాకు, పొదినా కాలానుగుణంగా ఆకుకూరలు) పప్పుచారు, తీపి పొంగలి, రాగి జావ ఇవ్వాల్సి ఉంది.

పెరిగిన ధరలతో వంట ఏజెన్సీలపై భారం

బియ్యం, చిక్కీలు, గుడ్లు, రాగిపిండి, బెల్లం ప్రభుత్వం అందిస్తోంది. మోనూ వంటలకు సంబంధించి ఇతర కూరగాయలు, నిత్యావసరాలు వంట ఏజెన్సీలు సమకూర్చుకోవాలి. దీనికి ప్రాథమిక పాఠశాలలో (ఒకటి నుంచి ఐదో తరగతి వరకు) ఒక్కో విద్యార్థికి రూ.5.85, ప్రాథమికోన్నత పాఠశాల (ఆరు నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు రూ.8.56 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. ప్రభుత్వం పిల్లలకు ఇచ్చే ఛార్జీలకు, నిర్వాహకులు కొనుగోలు చేసే కూరగాయలు, పప్పుల ధరలకు పొంతన లేకుండా పోయింది. నిర్దేశించిన మెనూ ప్రకారం టమాటాలతో వారంలో రెండు రోజులు కూరలు వండాల్సి ఉంటుంది. నూనెలు, పచ్చి మిర్చి, కారం, అల్లం, వెల్లుల్లి, చింతపండు, పప్పు దినుసులు ఇవన్నీ రోజువారీ వాడాల్సిందే. ప్రభుత్వం ఇచ్చేది చాలక వంట ఏజెన్సీ నిర్వాహకులు తమకు ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి గౌరవ వేతనం ఖర్చు చేసి సరుకులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం నిర్ణయించిన ధరలనే ప్రభుత్వం చెల్లిస్తోందని, తాజాగా పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకుని ఒక్కో విద్యార్థికి రూ. 20 చొప్పున అదనంగా చెల్లిస్తేగానీ నిత్యావసర సరుకులు కొనుగోలుకు సరిపోదని వంట ఏజెన్సీల నిర్వహకులు చెబుతున్నారు. రైతు బజార్లలో వినియోగదారులకు టమోటాలు, పప్పులు రాయితీపై అందిస్తున్న ప్రభుత్వం ఏజెన్సీలకు అసవరమైన సరుకులు సమకూర్చాలని కోరుతున్నారు.

ఒక్కో విద్యార్థికి రూ.20 ఇవ్వాలి

జి.నిర్మల, వంట ఏజెన్సీ నిర్వాహకురాలు, ప్రాకర్ల ప్రాథమిక పాఠశాల, పామర్రు మండలం

వంటకు సరుకులు, కూరగాయలు కొనడానికి ప్రభుత్వం ఇచ్చేది చాలడం లేదు. మా పాఠశాలలో 27 మంది పిల్లలున్నారు. ఒకొక్కరికి రూ.5.88 ప్రభుత్వం ఇస్తోంది. ఇంటి వద్ద పండే కొత్తిమీర, కరివేపాకు, ఆకు కూరలు తెచ్చి వండి పెడుతున్నా. ప్రభుత్వం ఇచ్చే మొత్తం చాలక నెలకు రూ.1200 వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం మెనూ ధరలను నిర్ణయించాలి. ఒక్కో విద్యార్థికి రూ.20 చెల్లించాలి.

రూ.3 వేలు అదనంగా ఖర్చవుతోంది

లలిత, గొల్లనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, గన్నవరం మండలం

హైస్కూల్లో చదివే ఒక్కో విద్యార్థికి రూ.8.56 ప్రభుత్వం ఇస్తోంది. గొల్లపూడి హోల్‌సేల్ మార్కెట్ నుంచి సరుకులు కొంటున్నాం. 240 మంది విద్యార్థులకు నెలకు రూ.21,540 పట్టి చెల్లిస్తున్నా. కూరగాయలు ధరలు భారీగా పెరిగాయి. రోజువారీ రాగి జావను వండి పెట్టాలని మోనూలో నిర్ణయించారు. గ్యాస్ సిలెండర్ 1200 ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇచ్చే మొత్తం చాలడం లేదు. నెలకు రూ.3 వేలు అదనంగా ఖర్చు చేసి వంట చేయాల్సి వస్తోంది. ఏజెన్సీ నిర్వాహకులు, హెల్పర్‌లకు వచ్చే జీతంలో ఈ మొత్తం ఖర్చు చేస్తున్నాం.

అజెండాపై చర్చ జరిగేనా..?

నగర మేయర్, అజెండాపై ప్రతిపక్ష సభ్యులతో పాటు అధికార పక్ష సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు తగిన సమాచారంతో అధికారులు సిద్దంగా ఉండాలని మేయర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. అలాగే విపక్షాలు లేవనెత్తే పలు అంశాలపై కానీ, ఆమోదించుకోవాల్సిన అంశాలపై ముందస్తుగా ఒక నిర్ణయానికి వచ్చిన అధికార వైసిపి కౌన్సిల్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై అధికార వైసిపి ఫ్లోర్‌లీడర్‌చాంబర్‌లో వారి కార్పొరేటర్లతో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారు. అలాగే అధికార వైసిపి పాలనా వైఫల్యాలు, భారాలపై కౌన్సిల్‌లో నిలదీయాలని ప్రధాన ప్రతిపక్షం టిడిపి ఆపార్టీ ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి అధ్యక్షతన ఆపార్టీ కార్పొరేటర్లు అజెండాపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల బాటలో నడుస్తూ పిపిపి మోడ్‌లో విలువైన విఎంసి ఆస్తులను ప్రయివేటు కార్పొరేట్ కంపెనీలు, వ్యక్తులకు దారదత్తం చేసే నిర్ణయాలు చేసే అధికార వైసిపి వైఖరి పట్ల సిపిఎం పూర్తిగా వ్యతిరేకించాలని నిర్ణయించింది. ఆపార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ఇప్పటికే ఆపార్టీ రాష్ట్ర నాయకులతో అజెండాపై చర్చించి, శనివారం విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. ప్రధానంగా భారాలు దిశగా అధికార వైసిపి చేసే నిర్ణయాలు, అలాగే పిపిపి పద్ధతిలో విఎంసి ఆస్తులు, సంస్థలను ప్రయివేటు వారికి కట్టబెట్టేందుకు ఈ కౌన్సిల్ అజెండాలోకి తీసుకొచ్చిన పలు అంశాల పట్ల సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. రూ.31.76 కోట్ల అంచనా వ్యయంతో విద్యాధరపురంలో ప్రస్తుతం ఉన్న కబేళా స్థానంలో పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్ షిప్ (పిపిపి) పద్ధతిలో ఆధునిక కబేళా నిర్మించడానికి, అజిత్ సింగ్‌నగర్‌లోని వాంబేకాలని సమీపంలోని 10 ఎకరాల డిస్నీల్యాండ్‌లో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై సిపిఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. అలాగే ఆటోనగర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పిపిపి మోడ్‌లో ఆధునీకరణ, దాని నిర్వహణ ఇవ్వాలని చేసిన ప్రతిపాదనపై కూడా సిపిఎం వ్యతిరేకిస్తూ కౌన్సిల్‌లో ఈ అంశాలపై అధికార వైసిపిని నిలదీయాలని ఇప్పటికే సిపిఎం నిర్ణయించింది. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అలాగే వీధి కుక్కల నివారణకు, విఎంసిపై పడుతున్న విద్యుత్ భారాలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదల కావాల్సిన నిధులు, ప్రభుత్వం మళ్లించిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజి స్కీమ్‌కు సంబందించిన నిధులు తదితర అంశాలపై అధికార వైసిపిని ప్రశ్నించడానికి సిపిఎం సిద్ధమయింది. గత ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో కౌన్సిల్ ఆమోదించి, ప్రభుత్వానికి పంపిన తీర్మానాలపై అతీ గతీ లేని వైనం, కౌన్సిల్ నిర్వహణ తీరు, ఎలక్ట్రానిక్ మీడియాను కౌన్సిల్‌లోకి రానీయకుండా అధికారపక్షం అడ్డుకుంటున్న వైనం తదితర అంశాలపై కూడా టిడిపి, సిపిఎంలు వైసిపిని నిలదీయనున్నట్లు రెండు పార్టీల ఫ్లోర్‌లీడర్లు నెల్లిబండ్ల బాలస్వామి, బోయి సత్యబాబు తెలిపారు. ఏది ఏమైనా సోమవారం జరిగే కౌన్సిల్ అజెండాపై చర్చకు ఏమేరకు అధికార వైసిపి అవకాశం ఇస్తుందో ప్రశ్నార్థకమేనని గత అనుభవాలను విపక్షాలు గుర్తు చేస్తున్నాయి.

ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటు

అనేక ఉద్యమాలకు తోడ్పాటు అందించారన్నారు. పోస్టల్ యూనియన్ నాయకులు సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు కృషి చేశారని చెప్పారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి బి.సుబ్రమణ్యం మాట్లాడుతూ ఉద్యోగం చేస్తూనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారన్నారు. ప్రజా సంఘాలకు తోడ్పాటు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు యూనస్, 31వ డివిజన్ కార్పొరేటర్ వై.నాగేశ్వరరావు, ఐద్వా నాయకురాలు వి.జ్యోతి, సిపిఐ నాయకులు లింగం ఫిలిప్, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ నాయకులు టి.చంద్రపాల్, డాక్టర్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **Anumula Mallikarjuna Someshwara Saipavan**, S/o Anumula Seetharama Chandran Vembu @ Anumula S Tarama Chandran Vembu, R/o: D.No.22-31, Kakani Nagar, Beside YSR Party Office, Nandigama Town and Mandal NTR District, A.P. That in my all records by mistake my father's name was mentioned as **Anumula S Tarama Chandran Vembu** but my father's original name is **Anumula Seetharama Chandran Vembu**, the above names are one and the same person. Hence i request the concerned authorities to change my father's name from **Anumula S Tarama Chandran Vembu** to **Anumula Seetharama Chandran Vembu** as per affidavit dated: 1/07/2023 executed in presence of Notary Public,Nandigama.

డిమాండ్ల సాధనకు పోరాడతాం

- ఎపిఎన్జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిపిఎస్ రద్దు, ఇతర డిమాండ్లపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎటువంటి ప్రకటన చేయకపోతే అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సమావేశాలు నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని అవసరమైతే పోరాటానికి కూడా వెనుకాడబోమని ఎపిఎన్జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఉద్యోగులకు హెచ్ఆర్ఎ తగ్గినా బేసిక్ పే పెరగటంతో ఎవరికి నష్టం కలగలేదని చెప్పారు. స్థానిక ఎపిఎన్జీఓస్ అసోసియేషన్ భవనంలో ఆదివారం కృష్ణా జిల్లా శాఖ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. రాష్ట్ర మహాసభల ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్ట్ 21, 22 తేదీలలో ఎపిఎన్జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలకు ముఖ్య అతిథిగా జగన్ మోహనరెడ్డి పాల్గొంటారన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఎపిఎన్జీఓ సంఘం మరింత పటిష్ఠంగా రూపొందించేందుకు విధానపరమైన నిర్ణయాలను బైలాలో మార్పులు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివారెడ్డి మట్లాడుతూ నూతన పీఆర్సీ సాధనకు, మధ్యంతర భతిని డిసెంబర్ లోపే సాధించేలా సంఘం కషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కష్ణా జిల్లాశాఖ అధ్యక్షులు ఉల్లి కష్ణ, సంఘం రాష్ట్ర కోశాధికారి ఎ రంగా రావు, కార్యదర్శులు రంజిత్ నాయుడు, ఎంవి కష్ణారెడ్డి, తూర్పు కష్ణా కార్యదర్శి ఎ వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి జాని బాషా, ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శోభన్ బాబు పాల్గొన్నారు.

మేడూరు-దూళిపూడిపాలెం రహదారి అధ్వానం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని మేడూరు-దూళిపూడిపాలెం రోడ్డు అధ్వానంగా తయారై ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారితో మేడూరు పాఠశాల వెళ్లడానికి విద్యార్థులు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారు. వర్షం వస్తే రోడ్డు చిత్తడైపోతుంది. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. మేడూరు-దూళిపూడిపాలెం రోడ్డు మూడు కిలోమీటర్లు ఉంటుంది. మట్టిరోడ్డు కావడంతో వర్షాకాలం వస్తే మరింత ఇబ్బందిగా ఉంటోందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

లక్ష్మీ ప్రసాద్‌కు పరామర్శ

ప్రజాశక్తి పెదపారుపూడి : మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన విషయం పాఠకులకు విధ్యుతమే. విజయలక్ష్మి తనయుడు అమెరికాలో స్థిరపడి తన తల్లి మరణ వార్త విని స్వగ్రామమైన పెదపారుపూడి వచ్చిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా.. కాజా వెంకటలక్ష్మి ప్రసాద్ (యుఎస్ఏ) ను ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, చప్పిడి కిషోర్, దగాని లెనిన్, పాలడుగు గణేష్, మహిళా నాయకురాలు కోగంటి వనజ, కనగాల శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను పరామర్శించకపోవడం దారుణం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం సీతారాంపురం గ్రామంలో ఆదివారం ముంపు బారిన పడిన పొలాలను మచిలీపట్నం నియోజకవర్గం జనసేన ఇంచార్జి బండి రామకృష్ణ పర్యటించి అక్కడి రైతులతో వారు పడుతున్న బాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలు, డ్రెన్‌లు పూడుకుపోవడం వల్ల ఈ పరిస్తితి వచ్చిందని ప్రభుత్వం వెంటనే స్పందించక పోతె తన సొంత డబ్బులతో జనసేన పార్టీ తరఫున పనులు చేయిస్తా అని బండి రామకష్ణ అన్నారు. గత 5 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు కారణంగా పొలాలు మొత్తం నీట మునిగాయనీ, నాలుగు రోజుల అయినప్పటికీ ప్రభుత్వ అధికారులుగానీ, అధికార పక్ష నాయకులుగానీ సీతారామపురం గ్రామ రైతులను పరామర్శించ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం ఇన్చార్జి పామర్తి రాజేష్, సీతారాంపురం జనసైనికులు, మచిలీపట్నం టౌన్ ఉపాధ్యక్షులు ఎం.డి సమీర్, తోట రాజేష్, మరియు ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పడకేసిన ప్రాజెక్టులు : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా జగన్ పాలన ప్రారంభించి నాలుగున్నర ఏళ్లు పూర్తయిన ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం రాష్ట్రంలో రైతులకు ముఖ్యమంత్రి ద్రోహం చేయడమేనని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్ రామ్ విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మొత్తం ఆయకట్టు 8 లక్షల ఎకరాలని, 30 లక్షల మందికి తాగునీరు టిడిపి హయాంలోనూ 13 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. వైసిపి 780 కోట్లు కేటాయించి పేపర్లకు ప్రకటనలు ఇచ్చుకున్నారని, త్వరగా ఐదు కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ నిర్మాణం మొత్తం ఆయకట్టు 2 లక్షల పదివేల ఎకరాలు కాగా టిడిపి ప్రభుత్వం 236 కోట్లు ఖర్చుపెట్టి నిర్మాణం పూర్తి చేసిందన్నారు. 2017లో చంద్రబాబు ప్రాజెక్టు ప్రారంభించారని పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా 13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు బం డే రాఘవ బచ్చు రఘునాథ్ ఎలవర్తి చిన్న షేక్ బాబావాలి కొల్లూరు ఇమ్మానుయేల్ రేపల్లె కష్ణారావు కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** టిడిపి హయంలో 23 ప్రాజెక్టులు పూర్తిచేస్తే నేటి వైసీపీ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మాణం చేపట్టలేదని, కనీసం అదనంగా 4సంవత్సరాలలో ఒక్క ఎకరాకు నీరివ్వలేదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. ఆదివారం అయన విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి పాలనలో నీళ్లించి సిరులు పండింస్తే నేడు వైసీపీ ప్రభుత్వం రక్తంతో పాలన చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులని పడకేసినన్నారు. కోస్తాంధ్రలో 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రాజెక్టులపై రూ. 21,442 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ 4ఏళ్ళలో 4,375కోట్లే ఖర్చు చేసిందన్నారు. వీటిలో రూ.40వేల కోట్ల దోచకుందని, వాటితో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చన్నారు. ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణ, పెన్నా నదులతో పాటు మొత్తం 69 నదుల్ని అనుసంధానం చేయడం వల్ల మన రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిస్తే నేడు ఆఖరి స్థానంలో నిలించిందన్నారు.

ప్రైవేటు బస్సు ఇంజన్‌లో మంటలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం టు హైదరాబాద్ వెళ్లడానికి ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో రెడీగా ఉన్న సాయి ఆర్కె ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఇంజనులో మంటలు వ్యాపించి స్వల్ప అగ్ని ప్రమాదానికి గురైంది. సిద్ధంగా ఉన్న బస్సు అడుగు భాగం నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో బస్సులో ఉన్న వారంతా కిందకు దిగేశారు. అప్రమత్తమైన బస్ డ్రైవర్ వెంటనే మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. బస్సు నిలిపి ఉండటంతో మంటలు వ్యాపించలేదని, అదే రన్నింగ్లో ఉండి ఉంటే మంటలు త్వరగా వ్యాపించి పెద్ద ప్రమాదమే జరిగుండేదని ప్రయాణికులు అంటున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. బస్సులో ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ లేదని ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎటువంటి ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు లేకుండా ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్న ఇటువంటి ప్రైవేట్ ట్రావెల్స్ పై రవాణా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆధునిక వైద్య సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకు రావాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. అప్డేట్-4 పేరుతో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎంజీరోడ్డులోని హోటల్ ఫార్చ్యూన్ మురళీ పార్క్ లో ఆదివారం సీఎంఈ జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించబడిన అను న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్ వైద్య సదస్సు ప్రారంభోత్సవంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావు ప్రసంగించారు. 'వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి. నూతన చికిత్సా విధానాలపై సమగ్రంగా చర్చించి, వినియోగంలోకి తీసుకొచ్చేలా సీఎంఈ నిర్వహించడం అభినందనీయం' అని డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత, అప్డేట్-4 సీఎంఈ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రమేష్ గాజుల మాట్లాడుతూ.. న్యూరో సైన్సెస్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, ఎండోక్రైన్ సర్జరీలు, బ్రెస్ట్ సర్జరీలు, మిడ్, హై లెవెల్ క్రిటికల్ సర్జరీల గురించి సదస్సులో చర్చిస్తున్నట్లు తెలిపారు. ప్రసంగాల అనంతరం సంబంధిత అంశాలపై ప్రతినిధుల సందేహాలను నిపుణులు నివత్తి చేశారు. అప్డేట్-4 సీఎంఈ ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ అండ్ ట్రామా సర్జన్ డాక్టర్ కె. దుర్గానాగరాజు, న్యూరో సర్జన్ డాక్టర్ తీగల రమేష్ వ్యవహరించగా, డాక్టర్ జి. శ్రీదేవి, డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ నరాలశెట్టి అనిల్ కుమార్, డాక్టర్ సౌమ్య మేదరమెట్ల, డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, డాక్టర్ పి. విశ్వేశ్వరరావు, డాక్టర్ సీఎస్ఆర్ సాయికష్ణ, డాక్టర్ సయ్యద్ జాఫర్ సైన్టిఫిక్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఐఎంఎ విజయవాడ ప్రెసిడెంట్ డాక్టర్ ఎంఎ. రెహమాన్, సెక్రటరీ డాక్టర్ పివి. దుర్గారాణి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుమంత్, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ వివేక్ నంబియార్ అతిధులుగా హాజరయ్యారు.

కాలువల్లో పూడికతీత

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలో ఇటీవల భారీ వర్షాలకు నీట మునిగిన పొలాలను టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా శనివారం పరిశీలించారు. ఈ విషయమై పెదపారుపూడి పొలాలలో నీటిని పాలకోడు మురుగు కాలువలోకి ప్రోక్లైన్ ద్వారా పంపేందుకు రైతులు కోరిన మీదట తనే డ్రైవర్‌గా నీటిని బయటకు పంపేందుకు పూడిక తీశారు. రైతుల కోసం పార్టీ తరపున తన సొంత నిధులు వెచ్చించి ఆ పని చేసినట్లు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బిడీ సమీరా కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగనబోయిన గాంధీ, గ్రామ పార్టీ కార్యదర్శి మేడేపల్లి రవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నందమూరు అడ్డరోడ్డు వద్ద దెబ్బతిన్న రోడ్డు

గుడివాడ రహదారి గతుకులమయం

ప్రజాశక్తి-గన్నవరం : కంకిపాడు మీదుగా వయా మానికొండ మీద వెళ్ళే గుడివాడ రహదారి పూర్తి గా అధ్వనం గా తయారైంది. గత 10 సంవత్సరాలుగా ఈ రహదారి మరమ్మత్తులు కూడా చేయని పరిస్థితినెలకొంది. గోతుల్లో వర్షం నీరు నిలిచిపోయి ఎక్కడ గోతులు ఉన్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. గోతుల రహదారితో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మానికొండ నుంచి నందమూరి అడ్డరోడ్డు వరకు రోడ్డు రెండువైపులా కుంగిపోయి దెబ్బతింది. దీని వలనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేక కుటుంబాల్లో విషాద ఛాయలు కనిపిస్తాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రోడ్డు అభివద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వాసవీ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గన్నవరం : వాసవి క్లబ్స్ సేవలు వివిధ వర్గాల ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జిల్లా ప్రోగ్రాం అధికారి దుడ్డు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని ఊటుకూరులో జరిగిన కాజా వారి జోన్ సోషల్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జోన్ చైర్మన్ కాజా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఊటుకూరు వాసవి క్లబ్, వనిత క్లబ్, కన్యక క్లబ్, తునికిపాడు పరమేశ్వరి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. జోన్ పరిధిలోని గ్రామాల్లో సిమెంట్ బల్లలు ఏర్పాటు, పాఠశాలల్లో జాతిపిత, అమరజీవి, సర్వేపల్లి ,చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాల ఏర్పాటు, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, పేద ఆర్యవైశ్యులకు బియ్యం,నిత్యావసర వస్తువులు పంపిణీ మరియు తదితర సేవా కార్యక్రమాలు ఉత్తమంగా చేపడుతున్నామని శ్రీనివాసరావు తెలిపారు.అనంతరం జోన్ పరిధిలోని నాలుగు క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు బ్యానర్ ప్రజెంటేషన్ చేసియగా, జోన్ చైర్మన్ కాజా శ్రీనివాసరావు దంపతులు మెమెంటోలు అందజేసి అభినందించారు.ష కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ మారం రోజారాణి, కె.పవన్,వాసవీ క్లబ్స్ అదనపు కోశాధికారులు పద్మనాభుని సర్వేశ్వరరావు, వేముల ఫణికుమార్,కాజా నాగేంద్రరావు, ప్రాంతీయ కార్యదర్శిని వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా జిల్లాస్థాయి చెస్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో ఆదివారం నాడు జిల్లా స్థాయి చెస్ పోటీలు ఉత్సాహ భరితంగా జరిగాయని కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ యస్.యం. ఫణి కుమార్ తెలిపారు.

చెస్ విజేతలతో ఉపాధ్యాయులు

ఈటోర్న మెంట్‌లో బాలుర విభాగంలో 34 మంది, బాలికల విభాగంలో 19 మంది పాల్గొన్నారని తెలిపారు. మొత్తం ఐదు రౌండ్లుగా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈపోటీలలో మొదటి నాలుగు స్థానాలు సాధించిన బాల, బాలికల క్రీడాకారులను ఆగస్టు 24 నుండి 27వ తేదీ వరకు అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. బాలుర విభాగంలో బి.నాగ చైతన్య, కె.సందీప్, టి.జివితేష్, ఎం.ఆదిత్య ఎంపికవ్వగా, బాలికల విభాగంలో ఆర్.శివ శరణ్య, యస్.జాయ్, వై.శరణ్య, వై.గుణశ్రీ ఎంపికయ్యారని తెలిపారు. ఈసందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులను గన్నవరం చెస్ అసోసియేషన్ మేనేజర్ జి.రామకృష్ణ, యస్.ఆర్. కోచింగ్ సెంటర్ అధ్యక్షులు జో.సౌజన్య, డక్టార్ నాగిని, డాక్టర్ రమ్య పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు.

4 నుండి హైలైఫ్ బ్రైడ్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వివాహ ఫ్యాషన్ అవసరాల కోసం మహిళలకు ప్రత్యేకంగా డిజైనర్ చీరలను అందించేందుకుగాను హై లైఫ్ బ్రైడ్స్ పేరుతో నగరంలోని హెూటల్ నోవాటె ల్‌లో ఆగస్టు 4 నుండి మూడు రోజుల పాటు

ప్రదర్శనలో పాల్గొన్న మోడల్స్

ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డొమినిక్ రాజ్ తెలిపారు. నగరంలోని హెూటల్ నోవాటెల్‌లో ఆదివారం ప్రముఖ మోడళ్లచే ఎగ్జిబిషన్ కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సినీ నటులు, మోడల్స్ డిజైనర్ చీరలను ధరించి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 4, 5, 6 తేదీలలో నోవాటెల్‌లో ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు డిజైనర్ చీరల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో అత్యున్నత ఫ్యాషనబుల్, డిజైనర్ చీరలు, బ్రైడల్ ఆభరణాలు, అప్పెరల్, యాక్ససరీలు, మరెన్నో అందుబాటులో ఉంటాయని తెలపిఆరు. లైఫ్ స్టైల్ ఉత్పత్తులు కూడా ఉంటాయని ముఖ్యంగా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్సాహంగా సంగీత సభలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : శాస్త్రీయ సంగీత పరిరక్షణకు, వ్యాప్తికి ఆవిర్భవించిన శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఇటీవల నిర్వహించిన సంగీత పోటీలలో విజేతలచే ఆదివారం ఉదయం శ్రీ శివరామకష్ణక్షేత్రం,

సంగీత పోటీ దృశ్యం

స్టార్ హాస్పిటల్స్ సౌజ న్యంతో స్వరలయ సౌరభం పేరిట నిర్వహించిన సంగీత సభలు స్వరాల జల్లులు వర్షిస్తూ పరిమళింప చేశాయి. శాస్త్రీయ సంగీత పోటీలు నిర్వహిస్తూ విజేతలకు వేదికలు కల్పించి సంగీతంపై వారిలో ఉన్న భక్తిని, అనురక్తిని పెంచుతూ నెలవారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమితి కార్యదర్శి సివి.రావు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఎంసి.దాస్, సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి సంగీత సభలను ప్రారంభించారు. విజేతలు వారి కళిని ప్రకటిస్తూ ప్రదర్శనలలో పాల్గొన్నారు.

కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి

వైఎస్ఆర్ కంటి వెలుగు ఎన్టీఆర్ జిల్లా డిపిఎం డాక్టర్ పి శిరీష

కండ్లకలక వస్తే వైద్యులను సంప్రదించాలి
పాత పద్ధతులు, చిట్కాలను ఆశ్రయించొద్దు
రోగులు జాగ్రత్తలు పాటిస్తూ ఐసోలేషన్‌లో ఉండాలి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : సర్వేంద్రియానం నయనం ప్రధానం. అన్ని అవయవాల్లోకెల్లా కళ్లు ప్రధానమైనవి. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని వైఎస్ఆర్ కంటి వెలుగు ఎన్టీఆర్ జిల్లా డిపిఎం డాక్టర్ పి శిరీష అన్నారు. కళ్ళకు వచ్చే రోగాల్లో కండ్లకలక కూడా ఒకటన్నారు. దేశ వ్యాప్తంగా దీని సమస్య నెలకొందని, ఎన్టీఆర్ జిల్లాలోను ఇది వ్యాప్తి చెందుతోందన్నారు. దీనిని ఎలా గుర్తించాలి, తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర విషయాలను ప్రజాశక్తికి వివరించారు.

ప్ర : ఎన్టీఆర్ జిల్లాలో కండ్లకలక వ్యాప్తి ఏ స్థాయిలో ఉంది.?

జ : కండ్లకలక అనేది అంటు వ్యాధి. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఆస్పత్రులకు వస్తున్న రోగుల్లో ఎక్కువ మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు, ప్రైవేటు ఆస్పత్రులకు వచ్చే రోగుల్లో దాదాపు 40 శాతం వరకు ఈ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఉంటున్నారు. వాతావరణం చల్లగా ఉండటం వల్ల త్వరగా ఇది వ్యాప్తి చెందుతుంది.

ప్ర : కండ్లకలక వచ్చిన రోగులు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి.?

జ : ఇన్‌ఫెక్షన్ ఉన్న వాళ్లు బయటకు వెళ్ల కుండా ఐసోలేషన్‌లో ఉండాలి. గుంపులు ఉన్న చోట్లకు అసలు వెళ్ల కూడదు. కరచాలనాలు చేయకూడదు. అంతేకాకుండా వారు ఉపయోగించే వస్తువులను ఇతరులు తాక కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. బెడ్‌షీట్లు, టవల్స్, జేబు రుమాళ్లు, నాప్‌కిన్స్ వంటివి సెపరేట్‌గా పెట్టుకోవాలి. తరచుగా చల్లటి నీటితో కళ్లను శుభ్రం చేసుకోవాలి. సబ్బుతో చేతులు ఎప్పటికప్పుడు కడుక్కుంటూ ఉండాలి. ఇతరులకు సోకకుండా నల్ల కళ్ల జోడు పెట్టుకోవాలి. ఎండ తగల కుండా చూసుకోవాలి. కంటాక్ట్ లెన్స్ అవాయిడ్ చేయడం మంచింది. ప్రత్యేకించి ఈ వ్యాధి ఉన్నన్ని రోజులు అలంకరణకు దూరంగా ఉండాలి. మేకప్ కిట్‌లు వేసుకో కూడదు.

ప్ర : ఎన్ని రకాలుగా వ్యాప్తి చెందుతుంది. ఎలా వ్యాపిస్తుంది.?

జ : కండ్లకలక అనేది బాక్టీరియా వల్ల సోకుతుంది. అలానే వైరస్ వల్ల కూడా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.

ప్ర : ప్రస్తుతం ఏ విధమైన కండ్లకలక వ్యాపిస్తోంది.?

జ : ఈ సీజన్‌లో బాక్టీరియా వల్ల సోకే కండ్లకలక రోగం వ్యాప్తిలో ఉంది.

ప్ర : వ్యాధి లక్షణాలు ఎలా గుర్తించాలి.?

జ : కళ్ల మంటలు ఉంటాయి. తరుచుగా దురదలు పుడుతుంటాయి. కళ్ల నుంచి నీరు కారుతుంటుంది. కళ్ల నుంచి ఎల్లో కానీ, గ్రీన్ రంగులో కానీ తరచుగా డిశ్చార్జి వస్తుంటుంది. అంటే పుసి కట్టుతుంటుంది. కనురెప్పలు అంటుకొని మూసుకొని పోతుంటాయి. కళ్లు ఎరుపు రంగులోకి మారుతాయి. కొంత మందికి జ్వరాలు కూడా వచ్చే చాన్స్ ఉంటుంది. దాదాపు 5 నుంచి 7 రోజుల వరకు దీని ప్రభావం ఉంటుంది.

ప్ర : ఎలాంటి లక్షణాలున్న వారిలో తీవ్రంగా ఉంటుంది.?

జ : తలలో చుండ్రు, ఎలర్జీలతో ఇబ్బందులు పడుతున్న వారికి కళ్ల మంటలు, దురదలు ఎక్కువగా ఉంటాయి.

ప్ర : ప్రస్తుతం వ్యాపిస్తున్న కండ్లకలకను ఏమని పిలుస్తారు.?

జ : ఇప్పుడు వ్యాపిస్తున్న కండ్లకల రోగాన్ని ఎక్యూట్ కంజెంక్టివైటిస్ అంటారు. ఎలర్జీల వల్ల కూడా కొన్ని కండ్ల కలకలు వస్తుంటాయి. ఇవి అంటు రోగాల లక్షణాలతో ఉండవు. ఈ అఎక్యూట్ కంజెంక్టివైటిస్ అనేది అంటు వ్యాధి.

ప్ర : ఈ రోగం వల్ల కళ్లకు ఏమైనా ప్రమాదాలు వచ్చే అవకాశం ఉంటుందా.?

జ : చెప్పుకో దగ్గ ప్రమాలేవీ ఉండవు. రోగం ఉన్నన్ని రోజులు ఇబ్బందులు ఉంటాయి. సర్వేం ద్రియానం నయనం ప్రధానం కాబట్టి జాగ్రత్తలు తీసుకుంటే కళ్లకు, కంటి చూపుకు మంచింది.

ప్ర : వ్యాధి తగ్గించు కోవడానికి చిట్కాలు ఏమైనా ఉన్నాయా.?

జ : చిట్కాలు లాంటివేమీ పాటించక పోవడమే మంచిది. పాత పద్దతులు అసలు పాటించ కూడదు. వ్యాధి లక్షణాల ఆధారంగా నిర్ధారణ చేసుకుని కంటి వైద్యులను సంప్రదించాలి. వారిచ్చే మందులు వేసుకుంటూ, సూచనలు, సలహాలు పాటించాలి. వారం రోజుల పాటు రెస్ట్‌లో ఉండాలి. రోగం తగ్గు ముఖం పట్టేంత వరకు మొబైల్స్, టివిలు అవైడ్ చేయడం మంచింది.

ప్ర : ఎలాంటి వారికి ఈ రోగం త్వరగా సోకుతుంది.?

జ : శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వాళ్లల్లో ఈ అంటు రోగం తొందరగా సోకుతుంది. పైగా ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి బాక్టీరియా తొందరగా వ్యాప్తి చెందుతుంది.

ప్ర : కండ్లకలక రోగస్తులు ఎలాంటి ఫుడ్ తీసుకోవలసి ఉంటుంది.?

జ : ఆహార పదార్థాలకు, కండ్లకలకకు ఎలాంటి సంబంధం లేదు. ఎలాంటి ఆహార పదార్థాలనైనా తీసుకోవచ్చు. అయితే బాడీనికి కూల్ చేసే కోకోనట్ వాటర్, సబ్జా గింజలు, సగ్గుబియ్యం వంటివి తీసుకుంటే మంచింది. చిన్న పిల్లలను మాత్రం కూల్‌డ్రింక్‌లు, ఐస్‌క్రీమ్‌లకు దూరంగా పెట్టాలి.

'అమ్మ' ప్రోత్సాహం భవిష్యత్తుకు బాసట

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దక్షిణ భారతదేశంలో రవాణా రంగానికి ఎంతో కీలకమైన ప్రాంతంగా అభివద్ధి చెందిన విజయవాడ నగరంలో "అమ్మ" విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం ఎంతో విలువైనదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మ కళ్యాణమండపంలో పేద విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డిల్లీరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ఉన్నత విద్య అందుకునేందుకు ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. దాతల భాగస్వామ్యం తోడైతే విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయగలుగుతామన్నారు. ఈ ఏడాది 600 మంది విద్యార్థులకు 13 లక్షల రూపాయల ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడంతోపాటు రెండు ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలందించడం గొప్ప విషయమన్నారు. మొగల్రాజు పురంలోని బోయపాటి శివరామకష్ణయ్య మున్సిపల్ పాఠశాలలను దత్తత తీసుకుని ముగ్గురు కంప్యూటర్ టీచర్లకు జీతాలను చెల్లించడంతోపాటు పాఠశాల అభివద్ధికి చర్యలు తీసుకోవడం ద్వారా నగరంలోనే ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎంతో అట్టడుగు స్థాయి నుంచి ఐఏఎస్ వరకు ఎదిగిన జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు జీవితం విద్యార్థులు స్ఫూర్తిదాయకంగాతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సుంకర చంద్రశేఖర్, గారపాటి సతీష్ బాబు దోనేపూడి దుర్గాప్రసాద్, యార్లగడ్డ సుబ్బారావు, అన్నే శ్రీనివాసరావు, బొబ్బా నారాయణ రావు మిరియాల వేంకటేశ్వర రావు అసోసియేషన్ సభ్యులు, సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉపకార వేతనాలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ఉన్నది 43... అనుమతులు 3

గంపలగూడెంలో ఇష్టారాజ్యంగా మిర్చి నర్సరీలు

మండలంలో కొనసాగుతున్న 43 మిర్చి నర్సరీలకు గానూ కేవలం మూడింటికి మాత్రమే అనుమతులున్నాయి. 40 నర్సరీలు సైతం అనుమతుల్లేకుండా ఎలా కొనసాగుతున్నాయనేది ఆశ్చర్యం.

ప్రజాశక్తి - గంపలగూడెం

గంపలగూడెం మండలంలోని మిర్చి నర్సరీ యజమానుల తీరు వెరైటీగా ఉంది. రైతులు కాయకష్టం చేసి, వేలాది రూపాయలు వెచ్చించి మిర్చినారు కొంటే అది పండుతుందో... ఎండుతుందో తెలియదు. కానీ ప్రాథమిక స్థాయిలోనే మిర్చి నర్సరీల యజమానులు అవసరమైన స్థాయిలో డబ్బు గుంజుతుంటారని రైతులు వాపోతున్నారు. కనీస నిబంధనలు పాటించని ఆ నర్సరీ యజమానులు అధికారులను సైతం ఖాతరు చేసిన దాఖలాలు లేవని తెలుస్తుంది. అడ్డగోలుగా ఏర్పాటుచేసిన నర్సరీలకు విత్తన లైసెన్సు పొందాలని చెపితే అధికారులను లక్ష్య పెట్టట్లేదన్నది సత్యం. రైతులు మిర్చి నారు కొంటే కనీసం రసీదు ఇచ్చే దిక్కు కూడా కనిపించడం లేదు. మండల వ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తుంటారు. తీరా నారుకొనే సందర్భంలో ఏ రకం నారు కొంటున్నామో తెలియని స్థితి. కారణం నర్సరీ యజమానులు మిర్చి నారు పేర్లను తెలియజేస్తూ, కనీస సమాచారాన్ని ప్రదర్శించకపోవడం. నాణ్యత గురించి వివరాలడిగితే ఏం భయం లేదు ఇది మంచిదే అంటూ అంటగట్టేస్తుంటారు. గతంలో నకిలీ మిర్చి నారు భారీగా అమ్మకాలు చేసిన నేపథ్యంలో పెనుగొలను, లింగాల, గంపలగూడెం, తదితర రైతులు దగాపడ్డ పరిస్థితి తెలిసిందే. ఇంత తెలిసినప్పటికీ అనుమతుల్లేని నర్సరీలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రతి నర్సరీని పరిశీలించి, ఉండాల్సిన అనుమతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మిర్చి నర్సరీల ద్వారా కొనుగోలు చేసే రైతులకు న్యాయం జరిగేలా చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.